



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శనివారం 26 జులై 2025



# పాఠశాల విద్యపై కూటమి ప్రత్యేక దృష్టి



**విద్యార్థుల చదువుపై దృష్టి సారించాలి**


**నవంబర్ నాటికి 10 వేల సైకిళ్లు పంపిణీ లక్ష్యం**

**విద్యను గాలికి వదిలిన గత ప్రభుత్వం**

సంతమాగులూరు, మేజర్ న్యూస్: చదువును ప్రతి విద్యార్థికి అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని విద్యార్థికి ఆర్థిక వనరులు అడ్డంకులు కారాదనే ఉద్దేశంతో వివిధ సామాజిక సంస్థల సహకారంతో సైకిళ్లు పంపిణీ చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్మలపాడు, మక్కెనవారిపాలెం గ్రామాల్లోని 453 మంది విద్యార్థిని, విద్యార్థులకు సెయిల్ సంస్థ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీని ప్రారంభించారు. సంస్థ సిఈవో రఘురాం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఆర్థిక వనరులు విద్యార్థుల చదువుకు ఆటంకంగా ఉండకూడదనే లక్ష్యంతో వివిధ సంస్థల సహకారంతో నియోజకవర్గంలో సైకిళ్ల పంపిణీ చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం నాడు-నేడు చేపట్టి పాత భవనాలకు రంగులు వేసి గొప్పలు చెప్పుకుందని విమర్శించారు. నవంబర్ నాటికి

మిగతా 6లో






# త్వరలో మరిన్ని నూతన బస్సులు

**బాపట్లకే మొదటి ప్రాధాన్యతనిస్తాం**

**'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ**

బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన విద్యుత్తు బస్సుల కేటాయింపులో బాపట్లకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని కర్లపాలెం మండలంలో సుపరిపాలనలో తొలి అడుగులో ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి బస్టాండ్ డిపో ఆవరణలో తనిఖీలు నిర్వహించి సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది తర్వాత బాపట్ల నియోజకవర్గంలో జరుగుతున్న సుపరిపాలనలో తొలి అడుగుకు మంచి స్పందన లభించిందన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు ఎన్నో మహోన్నతమైన కార్యక్రమాలు చేపట్టారని, దానిలో భాగంగానే ఆర్టీసీని గాడిలో పెట్టేందుకు చర్యలు

మిగతా 6లో

# రాష్ట్రంలో ప్రగతి దిశగా కూటమి పాలన

- జగన్ ఐదేళ్ల పాలనలో ఏపి సర్వనాశనం. రూ.10 లక్షల కోట్లు అప్పు
- ఏపికి అప్పు ఇవ్వొద్దంటూ వైసిపి నేతల మెయిల్స్
- రూ.1.60 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పయ్యావుల ప్రారంభోత్సవం
- 145 మందికి 85 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ
- డ్వాక్రా మహిళలకు నాలుగు కోట్ల రుణాలు అందజేత
- దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు పంపిణీ
- అగ్రికల్చర్ డ్రోను ప్రారంభించిన మంత్రి పయ్యావుల, ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: వైసీపీ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెడుతున్నాడని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు అన్నారు. శుక్రవారం పర్చూరు, నాగులపాలెం గ్రామాల్లో మంత్రి పయ్యావుల కేశవ్‌తో కలసి ఎమ్మెల్యే ఏలూరి పర్యటించారు. తొలుత పర్చూరు వై.జంక్షన్‌లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నేతలు, ఆలయ కమిటీ సభ్యులు మంత్రి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పర్చూరు బొమ్మల కూడలిలో ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పర్చూరు నగరంలోని నెహ్రూకాలనీ, నాగులపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొని ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా చేసిన సంక్షేమ

మిగతా 6లో



# ఆయుష్‌కు ఊపిరి'

**ప్రకృతి వైద్యం విస్తరణకు ప్రభుత్వం కసరత్తు**

**ఆయుష్ విభాగంలో 358 పోస్టుల భర్తీకి సర్కార్ గ్రీన్‌సిగ్నల్**

**కూటమి పాలనలో ఊపిరి పోసుకుంటున్న ఆయుష్ శాఖ**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వంలో ఆయుష్ శాఖ మళ్లీ ఊపిరి పోసుకుంటుంది. ప్రకృతి వైద్యం విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక కసరత్తు మొదలు పెట్టింది. నాడు జగన్ పాలనలో రాష్ట్రంలో ఆయుష్ శాఖ నిర్వీర్యం అయ్యింది. పాత వైద్యం ప్రజలకు అందని ద్రాక్షాలా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన ఏడాది పాలనలోనే ఆయుష్ శాఖకు మళ్లీ పునర్జన్మను ప్రసాదించింది. అంతర్జాతీయ యోగా డేతో ప్రపంచ దేశాలు ఏపి వైపు చూసేలా కూటమి సర్కార్ చేసింది. ఈ క్రమంలోనే

మిగతా 6లో



# నియోజకవర్గంలో రోడ్లకు రూ.34 కోట్లు మంజూరు

**సీఎం చంద్రబాబు, నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డాక్టర్ స్వామి**

కొండెపి, మేజర్‌న్యూస్: కొండపి నియోజక వర్గంలోని పలు నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పాలేరు వాగుపై ముప్పాళ్ల, పైడిపాడు రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి రూ.28 కోట్లు, టంగు టూరు - పాకల రోడ్డుకు రూ.6 కోట్లు మొత్తం రూ.34 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్టు మంత్రి స్వామి తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు.రానున్న 4 ఏళ్లలో కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని మంత్రి స్వామి పేర్కొన్నారు. అభివృద్ధి నిరంతరా యంగా కొనసాగాలంటే రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలని మంత్రి స్వామి అన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## తల్లికి ఆశయ సాధనలో తనయుడు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: చేజర్ల కోటేశ్వరమ్మ బాపట్ల చరిత్రలో నాలుగు పర్యాయాలు కౌన్సిల్ సభ్యురాలిగా ఏకైక బీసీ మహిళగా ఎన్నికయి వార్డు ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి గడపగడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేవారు. ప్రభుత్వం ఏదైనా ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా పనిచేశారు. 2022లో అనారోగ్యంతో కాలం చెల్లించారు. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గత ప్రభుత్వంలో ఆమె సేవలు గుర్తించి బాపట్ల 18 వ వార్డు పరిధిలో రైల్వే స్టేషన్ కూడలిలో విగ్రహం ఏర్పాటు చేశారు. తల్లి ఆశయాలను కొనసాగిస్తూ ఆమె ద్వితీయ తనయుడు బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు చేజర్ల సతీష్ 18 వ వార్డులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వార్డు ప్రజలకు చేరువే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి అందిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ 18 వ వార్డు టిడిపి అడ్డ అనేలా బలమైన సంకేతాన్ని ప్రభుత్వానికి తెలియజేశారు.



## ప్రాథమిక పాఠశాలకు బీరువా వితరణ

అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రోటరీ కార్యదర్శి అళహరి హరిప్రసాద్, వారి తండ్రి అళహరి వెంకటసుబ్బయ్య గారి జ్ఞాపకార్థం, చక్రాయపాలెం మండల ప్రాథమిక పాఠశాలకు 7000/- రూపాయలు విలువైన ఇనుప బీరువా అంద చేశారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల హెచ్ఎం పసుమర్తి అనూష, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వీ శ్రీనివాసరావు, రోటరీ కార్యదర్శి అళహరి హరిప్రసాద్, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, అన్నంగి సుబ్బారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, సంకా బాబు, తమ్మన శ్రీనివాసరావు, అంజాద్ బాషా, ఉపాధ్యాయినులు పిన్నింటి సీతాదేవి, కోట రామలక్ష్మమ్మ, పి పద్మినీలత తదితరులు పాల్గొన్నారు. కే వీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ వారు ప్రతి పాఠశాల అవసరాలు గుర్తించి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని భవిష్యత్ లో కూడా ఇంకా మంచి సేవలు చేయాలని పేర్కొన్నారు. రోటరీ ప్రపంచ వ్యాప్తంగా ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలలో ముందుంటు%శీ%దని సెక్రటరీ హరి ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమనంతరం దాత హరి ప్రసాద్ ని పాఠశాల ఉపాధ్యాయినులు శాలువాతో సత్కరించారు.



## రాష్ట్ర ప్రగతి లక్ష్యంగా చంద్రన్న పాలన

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రగతే లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధికే తలమానికంగా చంద్రన్న పరిపాలన సాగుతుందని బాపట్ల జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు, శ్రీ సీతారాముల అలయ ధర్మకర్త మోటుమర్రి రామసుబ్బారావు అన్నారు. శుక్రవారం చిన్నగంజాం గ్రామంలోని బూత్ నెంబర్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సరం అయిన సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి అదేశాలతో 276వ బూత్ ఇంచార్జి మోటుమర్రి రామసుబ్బారావు, భయ్యా సతీష్ అధ్వర్యంలో టీడీపీ నాయకులు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలపై అరా తీస్తూ తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటుమర్రి రామసుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లతో ప్రజలు సంతోషంగా వున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటుమర్రి రామసుబ్బారావు, భయ్యా సతీష్, సందు శ్రీనివాసరావు, వలిశెట్టి మహేష్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: 1999 వ సంవత్సరంలో జరిగిన కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన బాపట్ల జిల్లా చందోలు గ్రామ వాసి హాజీ బాషా పేరు మీద చందోలు గ్రామానికి ముఖ ద్వారం ఏర్పాటు చేస్తాము అని చెప్పిన వాగ్దానాన్ని నిజం చేసి చందోలుకు అమర జవాన్ హాజీ బాషా పేరుతో ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేయాలి అని అదేవిధంగా జిల్లా కేంద్రం బాపట్లలో వార్ మెమోరియల్, జిల్లా వ్యాప్త మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆఫీసుకు స్థలాన్ని కేటాయించాలి అని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జూలై 26 న కార్గిల్ విజయ్ దివస్ సందర్భం గా కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన బాపట్ల ప్రాంతంలోని చందోలుకు చెందిన అమర వీరులు హాజీ బాషా, నిజాంపట్నం గ్రామానికి చెందిన మస్తాన్ వలిల చిత్రపటాలకు నివాళు లర్పించ బడును అని తెలియజేశారు. అంబేద్కర్ సర్కిల్ లో జరపబోవు కార్గిల్ విజయ్‌దివస్ కార్యక్ర మంలో పాల్గొనవలసినదిగా కలెక్టర్ మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజులను ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, డి వెంకటేశ్వర్లు, వల్లూరి భావన్నారాయణ, రుక్మధర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

## పాఠశాల గ్రంథాలయ అభివృద్ధికి 'పుట్టంరాజు'చేయూత



అద్దంకి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు జెడ్పీ ఉన్నత పాఠశాల గ్రంథాలయ అభివృద్ధికి విద్యావేత్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి 5000 రూపాయల విలువైన పుస్తకాలు శుక్రవారం అందించారు. విద్యార్థుల మానసిక వికాసానికి, విజ్ఞానాభివృద్ధికి తోడ్పడే ఈ గ్రంథాలయ పుస్తకాలు పాఠశాల గ్రంథాలయాన్ని మరింత పరిపుష్టిగా మార్చనున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుందుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "పఠనం అనేది విద్యార్థి జీవితాన్ని ప్రభావితం చేసే శక్తిమంతమైన సాధనం అని, పుస్తకాలు మాత్రమే మనల్ని లోతైన ఆలోచనల వైపు నడిపిస్తాయన్నారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అంద చేసిన పుస్తకాలు మన పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా మారుతుంది" అని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ "పాఠశాలలు విద్యార్థుల స్వప్నాలకు మౌలిక స్తంభాలని, మంచి పుస్తకాలు వాళ్ల మేధోవికాసానికి ఉపయోగ పడి ప్రయోజకులుగా తయారు చేస్తాయన్నారు. విజ్ఞానం, విలువలను పంచి విద్యార్థులను అన్ని విషయాలలో విజేతగా నిలిపే అత్యుత్తమ సాధనాలు, గ్రామీణ ప్రాంతాల్లో కూ డా విద్యార్థులకు మంచి గ్రంథాలయ వనరులు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో పుట్టం రాజు బుల్లెయ్యరామలక్ష్మమ్మల ట్రస్టు పనిచేస్తుం దని" పేర్కొన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యా యులు పాశం కృష్ణయ్య తదితరులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. అనంతరం దాత పుట్టంరా జును పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## ఈనెల 26, 27 తేదీల్లో టైపు పరీక్షలు




రేపల్లె మేజర్ న్యూస్: స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, ఆంధ్ర ప్రదేశ్, మంగళగిరి వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాలలో 36 కేంద్రాలలో టైప్ రైటింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారని ఏపీ టైప్ రైటింగ్ అండ్ షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్ అధ్యక్షులు సి వి మోహన్ రావు శుక్రవారం తెలిపారు. ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషలలో లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలను, ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్ పరీక్షలను ఇంగ్లీష్, తెలుగు హైస్పీడ్ పరీక్షలు నిర్వహించు చున్నారు. గుంటూరు జిల్లాలో రేపల్లె, తెనాలి, గుంటూరు, నరసరావుపేట కేంద్రంలో పరీక్షలు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా షుమారు 5,000 మంది, రేపల్లె కేంద్రంలో 54 మంది హాజరవుతున్నారు. పరీక్షల ప్రకటన ఆలస్యముగా వచ్చినందున కేవలము ఒకరోజు అనగా జూలై 27వ తేదీ ఆదివారం మాత్రమే రేపల్లె కేంద్రంలో పరీక్షలు జరుగుచున్నవి. టైప్ రైటింగ్ పరీక్షల నిర్వహణ వివరములను స్థానిక టైప్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ నుగాని పరీక్షా కేంద్రముల చీఫ్ సూపరింటెండెంట్లను గాని సంప్రదించి తెలుసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షలకు హాజరు మంచి ఫలితాలను సాధించాలని సివి మోహనరావు కోరారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలు సాగు చేస్తే సాగు ఖర్చు తగ్గి అధిక లాభం పొందవచ్చని దర్శి వ్యవసాయ శాఖ ఏడిఏ కె.బాలాజీ నాయక్ అన్నారు. ఏడిఏ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పసుపుగల్లు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న పిఎండిఎస్‌ను, అదే గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రెండు ఎకరాలలో బిజ్జం రఘువర ప్రసాద్ రెడ్డి సాగు చేస్తున్న 5 లేయర్ మోడల్ పండ్ల తోటను విఏఏలు, విహెచ్ఎలు సందర్శించారు. రఘువర ప్రసాద్ రెడ్డి ఫైవ్ లేయర్ మోడల్ చూసిన ఏడిఏ ఆ రైతును అభినందించారు. ఆ రైతు సొంతంగా తయారు చేసి వాడుతున్న కషాయాలను పరిశీలించారు. అనంతరం ముండ్లమూరులోని ఎన్‌పిఎం షాపులో ఎంటి జె.ప్రభాకర్, ఎల్టు నరసింహులు బీజామృతం తయారు వాటి ఉపయోగాలు, విత్తన గుళికలు తయారు సీడ్ పెల్ టైజేషన్ లైవ్‌లో డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కె.బాలాజీ నాయక్, ఏవో ఎ.తిరుమల రావు, ప్రకృతి వ్యవసాయ శాఖ మాస్టర్ ట్రైనర్లు వై.మేరీదేటిల్లా, జె.ప్రభాకర్, హెచ్ఆర్ జండర్ మనోజ్, విఏఏలు, విహెచ్ఎలు, ప్రకృతి వ్యవసాయ శాఖ యూనిట్ ఇన్చార్జిలు, ఐసిఆర్‌పిలు, సీడ్ టు సీడ్ రైతులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం, అమృతలూరు గ్రామానికి చెందిన నలుకుర్తి సల్మాన్ ఖాన్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకున్నారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్లును వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి రూపంలో రూ. 3,50,000లు మంజూరు చేసి ఉన్నారు. మంజూర యిన మొత్తాన్ని నలుకుర్తి సల్మాన్ ఖాన్ కు ఎల్ వో సిరూపంలో శుక్రవారం అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు.



## ఏకె పురుగుమందుల షాపు ప్రారంభించిన మధుసూదన్‌ప్రసాద్

కొల్లూరు, మేజర్‌న్యూస్: ఏ.కె అగ్రి ట్రేడర్స్ పురుగు మందు షాపును ప్రారంభిస్తున్న కనగాల మధుసూదన్ ప్రసాద్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలో మరియు నాణ్యమైన మందులు ఇవ్వాలని అలాగే రైతుల పొలాల్లోకి వెళ్లి పరిశీలించిన తర్వాతే మందులు ఇవ్వాలని మరియు ఏ సమయంలో ఏ మందు పిచికారి చేయాలో రైతులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో రైతులు, పురుగుమందుల యజమానులు పాల్గొన్నారు.

## చావలిలో సుపరిపాలనలో తొలి అడుగు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం చావలి గ్రామంలో 119 వ బూత్ లో టిడిపి నాయకుడు లంకోజి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సుపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించిన సంక్షేమ కార్య క్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జి సుబ్బా రావు, తోట వెంకట సుబ్బా రావు, టి యజ్ఞ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల. వసంత లక్ష్మి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న ఐదు మందికి రూ.3లక్షల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక కష్టాలలో ఉన్న పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు అడిగిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేశారని వసంత లక్ష్మి అన్నారు. మీరు చేసిన ప్రభుత్వాన్ని గుర్తుంచుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. తర్వాత వెలుగు కార్యాలయాన్ని సందర్శించిన ఆమెను మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు చెప్పడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యపరిష్కరిస్తారని ఆమె హామీ ఇచ్చారు. గతంలో నూతనంగా నిర్మించాలనుకున్న వెలుగు కార్యాలయం మధ్యలో నిలుచుకోవడానికి ఆమెకు గుర్తు చేశారు. పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సతీమణి వసంతలక్ష్మికి ఘన స్వాగతంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, సీనియర్ నాయకులు ఈర్ల. వెంకటయ్య, కాలంగి శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతకల్లు సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఈర్ల పెద్ద కాశయ్య, మాజీ ఎంపీటీసీ పుచ్చనూతల గోపీనాథ్ చౌదరి, సంబూల లక్ష్మయ్య, కందుల చిట్టిబాబు, మేకల వెంకట్, గోను వెంకటేశ్వర్లు, ఖాసిం వలి, వెన్న వెంకటరెడ్డి, దొడ్డ సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జవహర్‌కు జేపీసి పుట్టినరోజు శుభాకాంక్షలు



చీమకుర్తి,మేజర్‌న్యూస్: పట్టణంలో అణగారిన కులాల ఐక్యవేదిక జేపిసి ఆధ్వర్యంలో సామా జిక న్యాయ స్ఫూర్తి ప్రధాత... గొప్ప మానవతావాది, ప్రజా వైద్యులు డాక్టర్.బి.జవహర్ 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వగృహం నందు అణగారిన కులాల ఐక్యవేదిక జేపిసి వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు,అనాధ వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ షేక్ ఖాదర్ బాషా డాక్టర్ జవహర్‌ను సాలువ, పూల మాలతో సత్కరించి హృదయపూర్వక పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు బత్తుల మల్లికార్జునరావు,జాతుల కవి పిన్నికి శ్రీనివాసరావు, జెపిసి నాయకులు చింతలపాలెం ఎలమందబాబు, సుబ్బారెడ్డి, షేక్ ఖాదర్ పాల్గొన్నారు.

## భైరవకోన సందర్శించిన దేవాదాయశాఖ అధికారి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనను దేవా దాయశాఖ జిల్లా అధికారి పానకాలరావు సందర్శిం చారు. ఈ సందర్భంగా ముందుగా భైరవకోన దేవస్థానం పరిసరాల్లో అభివృద్ధి పనులు జలపాతం వీక్షించి భక్తులకు పర్యాటకులకు అవసరమైన వసతులు కల్పనకు అభివృద్ధి పనులకు సంబంధించి అడిగి తెలు సుకుని పలుసూచనలు చేశారు. అనంతరం శ్రీత్రిముఖ దుర్గ భర్గులేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వర స్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జిల్లాఅధికారి పానకాలరావు, డివిజన్ పరిశీలకులు సత్యనారాయణ, ఇతర అధికారులను భైరవకోన ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి అధ్వర్యంలో అర్చకుల బృందం దేవస్థానం శేషవస్త్రాల తో సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలు కార్తీకమాసం సంద ర్భంగా వచ్చు భక్తులకు పర్యాటకులకు తాగునీరు, స్నానపుగదులు, ఇతర వసతులు పూర్తిచేయాలని తెలిపి భైరవకోన అభివృద్ధికి పలుసూచనలు చేశారు. దేవాదాయాధికారులు పానకాలరావు, సత్యనారాయణ, వంశీకృష్ణారెడ్డి, అర్చకులు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## పురుగుమందుల, ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని విత్తనాలు, ఎరువులు దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, అధికారులు రవి బాబు, శివ నాగ ప్రసాద్, ఒంగోలు వారు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా అనుమతులు లేని 4.02 కేజీల మిరప విత్తనాలను రూ.2,04,300లు అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. అలాగే 11.4 మెట్రిక్ టన్నుల ఎరువులను స్టాక్ రిజిస్టర్, నిల్వకు వ్యత్యాసం ఉన్న ఎరువులను అమ్మకాలు నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి డి.జవహర్‌లాల్‌నాయక్ తెలిపారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సిహెచ్ రవిబాబు మాట్లాడుతూ ఎరువుల పురుగు మందుల దుకాణాలలో గోడౌన్లలో తనిఖీ చేసి ఎరువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎఫ్‌సిఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించుకోవాలని దుకాణాలలో, గోడౌన్లలో స్టాక్ నిలువలను ప్రతిరోజు మండల వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని అలాగే స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలన్నారు. అదేవిధంగా స్టాక్ రిజి స్టర్ బిల్లులు పుస్తకాలు సక్రమంగా నిర్వహించాల న్నారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపా రాలు నిర్వహిస్తే వారిపై కఠినచర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి పాల్గొన్నారు.

## ప్రజల న్యాయమే ప్రథమం

### పి4 గ్రామ సభలో పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో న్యాయం పారదర్శకతకు పెద్దపీట వేసే విధంగా పామూరు పట్టణంలోని 1, 2, 3, 4వ సచివాలయాల పరిధిలో గ్రామ సభలు శుక్రవారం నిర్వహించబడ్డాయి. ఈ సభల్లో పి4 లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రజల సమక్షంలో జరిగింది. ఈ గ్రామ సభలకు మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై అధికారులతో చర్చించి ఎంపిక ప్రక్రియను దగ్గర నుండి పరిశీలించారు. ఎంపికలు ఎవరి కొరకైనా కావు ప్రజల హక్కులకు న్యాయం జరగాలి. ఇది మాన వతా విలువల ప్రశ్న పామూరులో ప్రజల న్యాయమే మా ప్రథమ ధ్యేయమని పువ్వాడి వెంక టేశ్వర్లు స్పష్టం చేశారు. ప్రజల మధ్యనే లబ్ధిదారుల ఎంపిక చేయడం ద్వారా ప్రభుత్వం పట్ల నమ్మకం పెరిగిందని, గ్రామస్థాయిలో న్యాయానికి పునాది వేసినట్లుగా ప్రజలు స్పం దించారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈవో అరవిందరెడ్డి, టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, ఆకుపాటి వెంకటేష్, పందిటి హరీష్, మెంటా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ బహుకరణ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ 70వ పుట్టినరోజును పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తికి నూతనంగా ఎంపికైన లయన్ చలువాది పార్థసారథి ఎంసిఏ చదువుతున్న పేద విద్యార్థిని గ్రానైట్ కార్మికుడు మురుగన్ కుమార్తె యజలరాశికి లాప్ టాప్ ను తన తండ్రికి అందజేశారు.లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చలువాది బదరి నారాయణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ నూనె హేమ సుందరం, లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, ట్రెజరర్ ఎస్ అంజిరెడ్డి తదితరులు డాక్టర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జవహర్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా పార్థసారథి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా తొలి సేవా కార్యక్రమం చేసినందుకు అభినందించారు.

## పార్టీ నాయకుడ్ని పరామర్శించిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులకు తోడుగా నిలుస్తూ మరోసారి తన మానవీయతను చాటుకున్నారు. రాజాసాయిపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పొన్నగంటి నరసింహులు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతిలో ఉండగా శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. నాయకుడు అంటే కేవలం పదవికాదు పార్టీ శ్రేణుల ఆపత్కాలంలో పక్కన నిలవడమే నిజమైన బాధ్యత అని పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. నరసింహులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుంటుపల్లి దశరథరామయ్య, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, ఎర్రగొర్ల రమేష్, వద్దినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఎంపీడీవో కార్యాలయంలో జయ రాజ్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ దళిత మహిళపై లైంగిక దాడికి పాల్పడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎమ్మార్వోను ఎమ్మార్పీఎస్ నాయ కులు జయరాజ్ నిలదీశారు. దళిత మహిళలకు అన్యాయం జరిగితే ఊరుకు నేది లేదని ఆర్థిక స్తోమత లేక కేవలం రూ.6వేలకు పనిచేసుకునే దళిత మహిళ పట్ల ఇంత వివక్షత చూపిస్తారా అని అసహనం వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని చర్యలు తీసుకోవాలని వెంటనే ఎంపీడీవోపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే మరింత నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రజల గుండె చప్పుడే వింటున్న పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: పి4 కార్యక్రమంలో భాగంగా టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు శుక్రవారం పామూరు పట్టణంలో పర్యటించారు. కాలనీల్లో నడుచుకుంటూ ఇంటింటికీ వెళ్లి ప్రజల గుండె చప్పుడే విన్నారు. ఇబ్బందులపై బాధితులతో నేరుగా మాట్లాడారు. అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం గ్రామస్థాయిలో పని చేస్తోందని ప్రజల సేవే అసలైన బాధ్యతగా చూస్తున్నామని పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పర్యటనలో పంచాయతీ ఈవో అరవింద రెడ్డి, వాణిజ్య విభాగ కనిగిరి అధ్యక్షుడు పందిటి హరీష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తర్లుపాడు ఎంపిడివో చక్రపాణి ప్రసాద్‌ను సస్పెండ్ చేయాలి: సుజన్ మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తర్లుపాడు ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ తన కార్యాలయ మహిళ సిబ్బందిపై లైంగిక వేధింపులకు గురిచేస్తూ వారిని మానసికంగా హింసిస్తున్న అధికారిపై కేసు నమోదయిందని, తక్షణమే విచారించి అతన్ని విధుల నుండి సస్పెండ్ చేయాలని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ తర్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే ఓ మహిళను సోమవారం లైంగిక వేధింపులకు గురిచేయడంతో పోలీసులను ఆశ్రయించగా విచారించిన పోలీసులు ఎంపీడీఓ పై కేసు నమోదు చేసి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. అతనిపై శాఖాపరమైన విచారణ చేపట్టి, తక్షణమే అతనిని సస్పెండ్ చేయాలని, చేయకుంటే ఆందోళన బాట పడతామని ఆయన హెచ్చరించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం ఇరువురు బాధితులకు రూ.4,80,179లు సీఎం రిలీఫ్ చెక్కులను సంతనూతల పాడు శాసనసభ్యులు విజయ్ కుమార్ పంపిణీ చేశారు. చీమకుర్తికి చెందిన చెరుకూరి కృష్ణంరాజుకు రూ.4,00,179ల చెక్కును అదేవిధంగా కాసునూరి శీనుకు 80 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే విజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు మండవ జయంతి బాబు, టిడిపి నాయకులు ఎడ్లపల్లి రాంబ్రహ్మం, ఎం.రాఘవ, గొల్లపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పౌరాణిక చిత్రానికి క్లాప్ కొట్టి ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: సమాజంలోని మంచినీ చెడుని తెలియజేస్తూ యువతకు దిక్సూచిగా దక్షిణ కాళీ సినిమా ఉండాలని టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయపడ్డారు. దర్శి పట్టణంలోని అద్దంకిరోడ్డులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంనందు శ్రీనిధి క్రియేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో దక్షణ కాళీ అనే పౌరాణిక చిత్రాన్ని చిత్రానికి క్లాప్ కొట్టి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ చిత్రానికి దర్శకత్వం తోట కృష్ణ, నిర్మాత మీసాల వాణి, సహాయ నిర్మాత మీసాల నాగవంశీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలి: కలెక్టర్





**సూర్య ప్రతినిధి బాపట్ల:** స్వాతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం ఏర్పాట్లపై ముందస్తు సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది.స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. పోలీస్ కవాతు మైదానాన్ని ముస్తాబు చేయాలని, జిల్లా ప్రగతి చాటి చెప్పాలా ఉండాలన్నారు. అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విశేష సేవలు అందించిన ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో సత్కరించడానికి అర్హులైన వారిని గుర్తించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించడానికి ఘనంగా ఆహ్వానించా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో నిలిపేందకు సీఎం చంద్రబాబు కృషి

- పర్చూరులో పర్యటించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల



పర్చూరు, మేజర్‌న్యూస్: జగన్ ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలో నెలకొని ఉన్న అంధకారాన్ని తొలగించి నేడు రాష్ట్రం సంక్షేమ వైపు పరుగులు పెట్టిస్తున్న విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పర్చూరు, నాగులపాలెం గ్రామాల్లోని ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేసి ప్రజల సమస్యలను విని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన సుమేవేశంలో మంత్రి మాట్లాడుడారు. గత ప్రభుత్వం చేసినటువంటి విధ్వంసకర పరిపాలన వల్ల రాష్ట్రం అధోగతి పాలైందని రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టటానికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టాలను ప్రజల ఒదరూ చూస్తున్నారని చెప్పారు. ప్రజల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీ అయినా కూడా రాష్ట్రంలో రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటదని ఆశయంతో రాష్ట్రంలో ధాన్యం రైతు మామిడి రైతుతో పాటు పొగాకు రైతులకు మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేసి గిట్టుబాటు ధరను కల్పించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు. అనంతరం డ్వాక్రా మహిళలకు నాలుగు కోట్ల రూపాయల చెక్కులను, సీఎం రిలీఫ్ ఫండ్ కింద 83 లక్షల చెక్కులు, వికలాంగులకు మోటూరు ట్రై సైకిల్స్ అందజేశారు. కార్యక్రమంలో మంత్రి కేశవ్‌తో పాటు స్థానిక శాసనసభ్యులు ఏలూరి సాంబశి వరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్ రైతులు పండించిన పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ అన్నదాత అభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలని దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావులను నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. దర్శి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయాన్ని శుక్రవారం డాక్టర్ లక్ష్మీ సందర్శించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణాన్ని అక్కడ ఉన్న ఆఫీస్ రూమ్స్, మీటింగ్ రూమ్స్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు సేవా కేంద్రాలుగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉండాలని అందుకు పాలక కమిటీలు కృషి చేయాలని ఆమె కోరారు. నియోజకవర్గ కేంద్రం పైన దర్శికి వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులు పండించిన పంటలు కొనుగోలు చేసుకునే కొనుగోలు కేంద్రంగా ప్రసిద్ధి చెందాలన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాన్ని కూడా తన వంతు కృషి జరుగుతుందని ప్రభుత్వపరంగా అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె వివరించారు. మన కూటమి ప్రభుత్వం రైతులు పక్షపాత ప్రభుత్వాన్ని ఆమె తెలిపారు. రైతుల కు నకిలీ లేకు ండా విత్తనాలు, ఎరువులు అందించడం, అదనా తన వ్యవసాయ పరికరాల ద్వారా సాంకేతికతతో కూడిన వ్యవసాయం ద్వారా అధిక ఉత్పత్తులు సాధించేందుకు కృషి చేయడం పండిన పంటకు గిట్టుబాట్లు కల్పించడం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కూడా పడ్డాయని సకాలంలో సాగర్ జలాలకు నీరు అందజేయడం జరుగుతుందని రైతులకు మంచి రోజులు వస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ లక్ష్మీ తో పాటు మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, దారం సుబ్బారావు, దర్శి మున్సి పల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మార్కెట్ యాడ్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.






# ప్రజల విశ్వాసానికి నిదర్శనం కూటమి పాలన

దర్శి, మేజర్‌న్యూస్: ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకెళ్లాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పం అని, రాష్ట్రంలో కొనసాగుతున్న సూపరిపాలనే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి పట్టణం 9వ వార్డులో శుక్రవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కూటమిపాలనలో జరిగిన అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రజల అవసరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు తీరు గురించి వివరాల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల కష్టాన్ని ముందుగా తెలుసుకొని పనిచేసే నాయకుడు చంద్రబాబు నాయుడు అని,జగన్ అసమర్ధ పాలనతోరాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుంటూ పడిపోయిందని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ప్రజల ఎంతో ఆనందంగా స్వేచ్ఛగా ఏడాదిగా ధైర్యంగా భరోసాగా బతుకుతున్నామని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో దర్శిమాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎ.యం.సి చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, వార్డు అధ్యక్షులు నాగేశ్వరావు, కర్నా శ్రీను నారపుశెట్టి మధు, జిల్లా ఆర్య వైశ్య నాయకులు కోట హనుమంతరావు, బొగ్గరపు సుబ్బారావు, గుర్రం బాల కృష్ణ క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, మహిళలు, వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పి4తో పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




దర్శి, మేజర్‌న్యూస్: మానవసేవే మాధవ సేవగా గుర్తించి ఉత్తీర్ణులైన విద్యావంతులు చేతివృత్తుల వారు పేదరికంతో మగ్గిపోతున్నారని అండగా నిలిచేందుకు సాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని, సమాజం బాగుంటే భవిష్యత్ తరాలు బాగుంటాయని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. పి4 విజన్ 2047 సదన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎండిఓ కార్యాలయంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, ఐదు మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్, అధికారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశంను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం శ్రామికుల వలె పని చేస్తున్నారని అన్నారు. సమాజంలో పేదవారు ఉండకూడదన్న లక్ష్యంతో ఒక విజినరీ తీసుకొని చంద్రబాబు ముందుకు వెళుతున్నారని అన్నారు. అందులో భాగంగానే సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పి4 విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నామని డాక్టర్ లక్ష్మి తెలిపారు. పేదరికం లేని సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు ముందుకు రావాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. అనేక రంగాలలో ఉత్తీర్ణులైన విద్యావంతులు, చేతివృత్తుల వారు పేదరికంతో మగ్గిపోతున్నారని వారి అభివృద్ధికి మన వంతు సాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆమె కోరారు. అమృత – 2 పథకం ద్వారా దర్శి పట్టణంలో 130 కోట్లతో ఇంటింటికి తాగునీరు అందించే పథకం కూడా త్వరలో చేపట్టానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కొలువుకు ఇంటర్వ్యూ నిర్వహించిన సంయుక్త కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: ఐ సి డి ఎస్ లోని అంగన్వాడి ఉద్యోగాలకు జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఇంటర్వ్యూలు జరిగాయి. నాలుగు అంగన్వాడి కార్యకర్తల పోస్టులకు 12 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అలాగే 49 అంగన్వాడి ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు జరగ్గా 95 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, సిడిపిఓలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ పాల్గొన్నారు.



# కెపిఐపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలి

## ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా యంత్రాంగం పని చేయాలి - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిర్దేశించిన కెపిఐపై జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సమగ్రంగా పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఆయా అంశాలలో పురోగతిని తాను కూడా ప్రతివారం సమీక్షిస్తానని చెప్పారు. కె.పి.ఐ. లక్ష్యాలు - పురోగతిపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ప్రకాశం భవనంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా మన రాష్ట్రం కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు స్వర్ణాంధ్ర - 2047 పేరుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఇందుకు ప్రధానంగా దృష్టి సారించాల్సిన అంశాలను గుర్తించి వీటిలో పురోగతి కోసం కెపిఐలను ప్రభుత్వం ఎంచుకున్నట్లు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే వీటి కోసం లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. ప్లానింగ్ డిపార్ట్మెంట్ నుంచి రాష్ట్రస్థాయిలో అన్ని శాఖల ఉన్నతాధికారులకు వీటిని తెలియజేస్తారని, అనంతరం అక్కడ నుంచి జిల్లాలలోని ఉన్నతాధికారులకు శాఖల వారీగా ఇవి వస్తాయని, వీటిని మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆయా లక్ష్యాలను కాలానుగుణంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసేలా చూడాలని చెప్పారు.

**ఫైళ్ళు సైతం...** పరిపాలనలో సాంకేతిక వినియోగానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం, ఇందులో భాగంగా శాఖల వారీగా ఆయా కార్యాలయాలకు సంబంధించిన జీవోలు, సర్క్యులర్లు, ఇతర కీలక ఫైళ్లను కూడా ఆన్లైన్లో పొందుపరిచేలా చర్యలు చేపట్టిందని కలెక్టర్ చెప్పారు. వీటిని epts.ap.gov.in వెబ్ సైటులో అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఇమాంస


పొదిలి, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ శుక్రవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. రైతుల సంక్షేమ కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ కు మార్కెట్ కమిటీ కార్యదర్శి వి.శంకర్‌రెడ్డి, కార్యాలయం సిబ్బంది పూల బొకేలు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రోళ్ళ శ్రీను, శ్రీదేవిలు శాలువాలుకప్పి ఘనంగా సత్కరించారు.

## విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం

### ప్రిన్సిపల్ నాగూర్‌వలి - చెస్ విజేతలకు అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని లాయర్ పేటలోని నారాయణ సిఓ, ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ఇంటర్నేషనల్ చెస్‌డే సందర్భంగా ఇండియన్ వన్డే ఓపెన్ చెస్ టోర్నమెంట్ - 2025 ఇన్ అసోసియేషన్ విత్ ది ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వారు ఎంజిబి ఫెసిలిటీ మాల్ నెల్లూరులో నిర్వహించిన చెస్ కాంపిటీషన్లో నారాయణ సిఓ అండ్ ఓలంపియాడ్ స్కూల్ నుండి ప్రకాశం జిల్లా నుండి బాల మహేష్ రెడ్డి రెండో స్థానం, లక్కిరెడ్డి సుదీక్ష రెడ్డి మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగూర్ వలి, నారాయణ స్కూల్స్ ప్రకాశం జిల్లా ఏజీఎం నర్రావుల పెద్దిరెడ్డి విద్యార్థులను అభినందిస్తూ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులను ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కోసం అన్ని రకాలుగా సహకరిస్తుందని అకాడమిక్స్‌కే కాకుండా క్రీడలను కూడా ప్రోత్సహిస్తుందని తెలిపారు.



## భూమి కబ్జాపై మంత్రి గొట్టిపాటికి ఫిర్యాదు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని మక్కెన వారి పాలెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు తమ్మిశెట్టి కృష్ణ తన 30 సెంట్ల భూమిని గ్రామానికి చెందిన వ్యక్తి కబ్జా చేశారని తనకు న్యాయం చేయాలని మంత్రి గొట్టిపాటికి విన్నవించారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శుక్రవారం మక్కెనవారిపాలెం విచ్చేసిన మంత్రి గొట్టిపాటికి తనకు న్యాయం చేసే ఆదుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు తనకు తన పూర్వీకుల నుంచి సంక్రమించిన ఎకరం 40 సెంట్లు భూమిని తన భూమి పక్కనే ఉన్న గుంజి వెంకటేశ్వరరావుకు కౌలుకు ఇచ్చానని కొంతకాలం తర్వాత పరిశీలించగా తన భూమికి ఉన్న సరిహద్దురాలను పీకివేసి ఉన్నట్లు గుర్తించి సదరు వ్యక్తిని ప్రశ్నించగా బెదిరింపులకు పాల్పడుతున్నాడని మంత్రి గొట్టిపాటి ముందు తన ఆవేదనను వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పందిస్తూ తాసిల్దార్ కే రవి బాబుతో మాట్లాడుతూ సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.



## షర్మిల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న యువ పారిశ్రామికవేత్త దాసరి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన యువ పారిశ్రామిక వేత్త వివిధ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే సంఘ సేవకులు దాసరి నారాయణ శుక్రవారం విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవనంలో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారధ్యంలో ఏపీసిసి చీఫ్‌వై.ఎస్ షర్మిలారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షర్మిలారెడ్డి నారాయణతో మాట్లాడుతూ మీలాంటి యువకులకు కాంగ్రెస్ పార్టీలో ఉజ్వల భవిష్యత్ ఉందని మీరు మీలాంటి యువకులు అందరిని సమీకరించి కాంగ్రెస్‌పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయా లని ఆమె కోరారు. దాసరి నారాయణ షర్మిలమ్మతో మాట్లాడుతూ ఈదేశంలో ఈ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్‌పార్టీమాత్రమే! శరణ్యం అని భావించి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నమ్మి మీ నాయకత్వాన్ని బలపరచడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తనకు పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన చిత్తశుద్ధితో పని చేస్తానని షర్మిలమ్మను కోరారు.

# ఒంగోలులో గంజాయి బ్యాచ్ అరెస్టు

### గంజాయి రవాణా, తాగుతూ, చైన్ స్నాచింగ్‌కు పాల్పడే ముఠాను అరెస్టు చేసిన తాలూకా పోలీసులు

### గంజాయి, బంగారు ఆభరణాలు స్వాధీనం మీడియాతో ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు వెల్లడి



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయ, సేవిస్తున్న ముద్దాయిలని, చైన్ స్నాచింగ్ దొంగతనాలకి పాల్పడుతున్న ముద్దాయిని ఒంగోలు తాలూకా పోలీసులు అరెస్టు చేసినట్లు ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు తెలియజేశారు. శుక్రవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. 1.గుంజి నరసింహారావు (30) సోమరాజు పల్లి గ్రామం, సింగరాయకొండ మండలం, 2. బొంతల గోపాలకృష్ణ, విరాట్‌నగర్, ఒంగోలు. 3. ఎనుగంటి కార్తిక్ (19) పెర్నమిట్ట గ్రామం 4. షేక్ అల్తాఫ్ (28) ఇస్లాం పేట 2వలైన్, ఒంగోలు 5. మోట నవీన్ (27)జయప్రకాశ్ కాలని, ఒంగోలు. 6. ఆవులమంద అంకబాబు (40) ఎండ్లూరు గ్రామం, ఎస్‌ఎన్ పాడు మండలం. 7. ఎకాంబరం నరేంద్ర (27)మహేంద్ర నగర్ 1 వ లైన్, ఒంగోలు. 8. తన్నీరు అఖిల్ తండ్రి బాబు (27) వెంకటేశ్వరనగర్, ఒంగోలు. 9. కుందురు ప్రవీణ్ (25) సుజాత నగర్ 2వ లైన్, ఒంగోలు. 10. షేక్ కృపా రావు (37)లను అరెస్టు చేసినట్లు తెలియజేశారు. వారి వద్ద నుండి సుమారు రూ 30 వేలు విలువ కల్గిన కేజీన్నర గంజాయి, 5 బంగారు చైన్లు, ఒక తాళిబొట్టు పుస్తే, ఒక బంగారు నల్లపూసల దండను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. సుమారు రూ.14,50,000 సొత్తును రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఏ1 ముద్దాయి గుంజి నరసింహారావు గంజాయికి అలవాటు పడి ఒరిస్సాకి చెందిన గంజాయి విక్రయదారులు మిలన్ దాస్, శంకర్ పటేకర్, హడి అనువారితో పరిచయం చేసుకొని అతను కూడా కొద్ది మొత్తంలో గంజాయి తీసుకుని వచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ఒంగోలులో అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయి అనే ఆశతో ఆంధ్రఒరిస్సా సరిహద్దులకు వెళ్లి అక్కడ మిలన్ దాస్, శంకర్ పటేకర్, హడి వద్ద నుంచి గంజాయిని ఒక్కొ కేజీ రూ 2000 చొప్పున కొనుగోలు చేసి, వచ్చేటప్పుడు కొద్ది దూరం రైలులో కొద్ది దూరం బస్సులో ప్రయాణిస్తూ ఒంగోలుకి చేరుకుంటాడు. ఇంటిలో చిన్నచిన్న పొట్లాలుగా చేసి ఒంగోలులోని కాలేజీల దగ్గర ఎవరైనా విద్యార్థులు అడిగితే వారికి ఒక్కొక్క ప్యాకెట్ రూ 300 నుంచి రూ.500 మధ్యలో అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలకి, ఖర్చులకి వాడుకునేవాడు. ఈ క్రమం లోనే నరశింహారావుకి గోపాలకృష్ణ, అల్తాఫ్‌లు పరిచయం అయ్యారు. గోపాల కృష్ణ, అల్తాఫ్‌లు కూడా గంజాయి తాగుతారు, అమ్ముతారు. నరసింహ తెచ్చిన గంజాయిలో గోపాల కృష్ణ,అల్తాఫ్‌కి కూడ కొంత ఇవ్వగా వారు గంజాయిని చిన్న చిన్న ప్యాకేట్లుగా చేసి అమ్మేవారు. అల్తాఫ్ కార్ మెకానిక్ షాప్ దగ్గరకి వెళ్ళినప్పుడు అక్కడ వీరు ముగ్గురం, అల్తాఫ్ స్నేహితులు అయిన ఎనుగంటి కార్తిక్, మోట నవీన్, ఆవులమంద అంకబాబు, ఎకంబరం నరేంద్ర, కుందురు ప్రవీణ్, తన్నీరు అఖిల్,షేక్ కృపా రావులము గంజాయు తాగుతుండేవాళ్లము. నరసింహ ఎనుగంటి కార్తిక్, మోట నవీన్, ఆవులమంద అంకబాబు, ఎకంబరం నరేంద్ర, కుందురు ప్రవీణ్, తన్నీరు అఖిల్, షేక్ కృపా రావులకి గంజాయి ప్యాకెట్లు ఇవ్వగా వారు వాటిని అమ్మేవారు. వచ్చిన లాభాన్ని అంతా పంచుకునే వాళ్ళు. సుమారు ఒక నరశింహని మిగతా ముద్దాయిలు గంజాయి కావాలని అడుగగా మూడు రోజుల క్రితం నరశింహ వైజాగ్ వెళ్లి అక్కడ నుంచి ఆంధ్ర, ఒరిస్సా బార్డర్‌కి వెళ్లి అక్కడ మిలన్ దాస్, శంకర్ పవేకర్, హడిల వద్ద కేజీన్నర గంజాయి కొనుగోలు చేసి దానిని కొద్ది దూరం బస్సులో, రైల్లో ప్రయాణిస్తూ చివరికి ఒంగోలులోని నరశింహ ఇంటికి చేరుకున్నాడు. తన ఇంట్లో దాచి పెట్టాడు. శుక్రవారం నరశింహ మిగతా ముద్దాయిలతో కలసి గంజాయి పంచుకోవటానికి రాగ ఒంగోలు మండలంలో ముక్తినూతలపాడు గ్రామ శివారున ధరణి వెంచేర్‌కి తీసుకొని రాగా విషయం తెలుసుకున్న పోలీసులు దాడి చేశారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ముద్దాయిలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కేసులో నరశింహకి గంజాయి సరఫరా చేసిన ఓడిశాకు చెందిన ఐదుగురు పరారిలో ఉన్నట్లు వారిని త్వరలో పట్టుకొంటా మని ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు తెలియజేశారు.

**ఎస్పీ అభినందనలు...**

గంజాయి బ్యాచ్‌ను పట్టుకోవడంతో ప్రతిభ కనబర్చిన ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు, తాలూకా సిఐ విజయ కృష్ణ, ఒంగోలు టు టౌన్ సీఐ యం.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా ఎస్సై ఫిరోజ్, సిసిఎస్ సిబ్బంది బాలాంజనేయులు, కానిస్టేబుల్స్ అంజిబాబు, రఘు, రవికుమార్ వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.








# రాష్ట్రంలో ప్రగతి దిశగా కూటమి పాలన

**మొదటి పేజీ తరువాయి** పథకాలపై కరపత్రాన్ని ఇంటింటికి మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్చూరులో కోటి రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను, నాగులపాలెంలో 60 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని నాలుగు కోట్ల రూపాయల శ్రీనిధి చెక్కులను స్వయం సహాయ సంఘాలకు అందజేశారు. సీఎం సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న 145 మందికి 85 లక్షలు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అగ్రికల్చర్ డ్రోన్ మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే ఏలూరిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి 10 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే ఓర్వలేని జగన్ తన వైసిపి మూకలతో రాష్ట్రానికి అప్పులు ఇవ్వద్దంటూ బ్యాంకర్లకు రెండు వందల ఈ మెయిల్స్ పెట్టించారని మండిపడ్డారు. బుద్ధి, జ్ఞానం ఉన్న వాళ్ళు ఎవరూ ఇలా రాష్ట్రానికి ద్రోహం చేయాలని చూడరని ఆగ్రహం వ్యక్తంచ ఏశారు. ఇలా రాష్ట్రానికి ద్రోహం చేయాలని కుట్రలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాసిరకం మద్యం అమ్మి 3500 కోట్లు ప్రజల సొమ్మును జగన్ దోచుకున్నాడని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవస్థలన్ని భ్రష్టుపట్టాయన్నారు. రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యత ప్రజలు సీఎం చంద్రబాబుపై పెడితే ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తే కీలక బాధ్యత మంత్రి పయ్యావులపై చంద్రబాబు ఉంచారని చెప్పారు. అనంతరం పర్చూరు మార్కెట్ యార్డ్‌లోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో పొగాకు కొనుగోలు తీరును అడిగి తెలుసుకున్నారు. బయ్యర్లను కొనుగోలు విధానాన్ని, సమస్యలను అడిగి తెలుసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, వైస్ చైర్మన్ శంకరశెట్టి చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, నాయుడు హనుమంతరావు, తిరుమలశెట్టి శ్రీహరి, పొద వీరయ్య, నల్లపనేని రంగయ్య చౌదరి, తాటి నాగేశ్వరరావు, ఆర్డిఓ గ్లోరియా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న తదితరులు పాల్గొన్నారు.

**ఇడుపులపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం**

ప్రతి రైతు పొగాకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని కొంత సమయమనం పాటించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఇంకోల్లు ఇడుపులపాడులో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో కూటమి ప్రభుత్వం సంచల నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. రైతుల పట్ల ప్రేమ అభిమానంతో సీఎం చంద్రబాబు ఎన్నో ఇబ్బందులు ఉన్న రైతులను ఆదుకోవాలని లక్ష్యంతో ప్రభుత్వం పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టిందన్నారు. వైసిపి హయాంలో మార్కెట్లో శెనగలు కొనుగోలు చేసి డబ్బులు వసూలు చేసిన చరిత్ర ఎవరిదో చూసుకోవాలన్నారు. ప్రతి పొగాకు కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా సేవ చేయాలని తలంపుతో ఐదు నుంచి పది వేలు ఖర్చు పెట్టుకుని భోజనం సైతం పెడుతున్నట్లు వెల్లడించారు. ఇకనైనా పిచ్చి రాతలు మానుకొని రైతులకు ధైర్యం చెప్పేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, మార్ఫెడ్ డిఎం కరుణశ్రీ, సుబ్రహ్మణ్యం, ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షుడు నాయిడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.








# పాఠశాల విద్యపై కూటమి ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి** నియోజకవర్గంలో సుమారు పదివేల మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నామని, వివిధ సామాజిక సంస్థలు ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చాయని చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో విద్యా శాఖలో సమూల మార్పులు చేపట్టినట్లు తెలిపారు. సైకిలు తొక్కడం విద్యార్థులకు దూరం తగ్గించడమే కాకుండా శారీరక వ్యాయామంగా పని చేస్తుందన్నారు. విద్యార్థులకు మంచి వాతావరణంలో విద్యను అందించడమే కాకుండా చక్కటి భోజన సదుపాయంతో అవసరమైన పుస్తకాలు బ్యాగులు ఇప్పటికే విద్యాశాఖ సిద్ధం చేసిందన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసే పుస్తకాలపై బ్యాగులపై గత ప్రభుత్వం జగన్ ఫోటోలను ముద్రించి రాజకీయ రంగులు అద్దారని, ప్రశాంత వాతావరణంలో రాజకీయాలకు దూరంగా విద్యార్థులకు చదువు అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ముందుకెళ్తున్నారని వివరించారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రాజెక్టులు నీటితో కలకలాడుతున్నాయని, చివరి ఎకరా వరకు నీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. సకాలంలో రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అనంతరం గ్రామ సభలో 46 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్‌బాబు, సీనియర్ నాయకులు చేవూరి వాసురెడ్డి, ఎండిఓ జ్యోతిర్మయి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పుట్టవారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్, మాజీ జెడ్పిటిసి తెల్ల శ్రీను, మక్కెన జగదీష్, మెడికల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్‌కు ఊపిరి'

**మొదటి పేజీ తరువాయి** ఏపిలో మూలనపడిన ఆయుష్ సేవలు మళ్లీ విస్తృతం చేయాలని భావించింది. జిల్లాల్లో కుంటుపడిన ప్రకృతి వైద్యం మళ్లీ పునర్జన్మను ఇవ్వాలని భావించి ఆయుష్ శాఖలో పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

**358 పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్**

ఆయుష్ విభాగంలో 358 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆయుష్ సేవల విస్తరణ కోసం సత్వర నియామకాలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 71మంది డాక్టర్లు, 26 జిల్లాలకు ప్రోగ్రాం మేనేజర్లు, సహాయకులను, 90 మంది పంచ కర్మ థెరపిస్టులతో పాటు మొత్తం 358 మందిని సత్వర నియామకానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. వైసీపీ పాలనలో ఆయుష్ సేవలపై కేవలం 37 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఆ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. 2024-25 సంవత్సరానికి కేంద్రం ఆమోదించిన స్టేట్ యాన్యువల్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టమాని వెల్లడించారు.




# త్వరలో మరిన్ని నూతన బస్సులు

**మొదటి పేజీ తరువాయి** తీసుకున్నామని పేర్కొన్నారు. గత అయిదేళ్లలో గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల ఆర్టీసీ అధోగతి పాలయ్యిందన్నారు. 13 నెలలుగా ఆర్టీసీని ఒక ప్రణాళికబద్ధంగా ముందుకు తీసుకువెళ్లడానికి కంకణం కట్టుకున్నామని, ప్రభుత్వం ఏర్పాటైన 9 నెలల్లోనే కార్మికుల నైట్ అలవెన్స్ పెండింగ్ బకాయిలు వేతనం రూ.20 నుంచి రూ.130లకు పెంచామన్నారు. కార్గో సర్వీసులు ప్రారంభించే డోర్ టు డోర్ చేరే విధంగా సేవలందిస్తున్నామని వెల్లడించారు. అద్దంకికి 12 బస్సులు కేటాయించామని అలాగే చుట్టుపక్కల మరికొన్ని ఇచ్చామని త్వరలో రానున్న కొత్త బస్సుల్లో బాపట్లకు మొదట ప్రాధాన్యత ఇస్తామన్నారు. రెవెన్యూ శాఖ ఇచ్చిన 7.2 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండోర్ స్టేడియం, అన్ని క్రీడా ప్రాంగణాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పూర్తిచేసి ప్రారంభోత్సవానికి బాపట్లకు మరలా వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, తహసిల్దార్ సలీమా, పురపాలక కమిషనర్ జి రఘునాథరెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు, జిల్లా రవాణా అధికారి టి పరంధామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధం కావాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



వర్షాకాలంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో విపత్తును ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన ప్రణాళికపై జిల్లా, మండల స్థాయి అధికారులతో శుక్రవారం అయినా సమావేశం నిర్వహించారు. ఎగువ ప్రాంతాలలో అధికంగా వర్షాలు కురుస్తున్నందున కృష్ణానది వరద విపత్తును దృష్టిలో ఉంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తును ఎదుర్కోవడానికి ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాకు తుపాను, అధిక వర్షాలు, వరద విపత్తు నష్టాన్ని తెచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఆలమట్టి, శ్రీశైలం, నాగా ర్జున సాగర్, కృష్ణ బ్యారేజి 90% నిండుగా ఉండడ ంతో ఎగువ నుంచి వరదా వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ఏర్పాట్లు చేసు కోవాలన్నారు. కృష్ణానది కరకట్టపై నివాసముంటున్న గృహాల సర్వే చేయాలన్నారు. కరకట్టకు గండ్లు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక, కంకర బస్తాలు సిద్ధం చేసుకుని కట్టను బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్ డి ఓ లు, జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 30న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 30వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరగనున్నట్టు సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు తెలిపారు. ఈ సమావేశానికి సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ అధ్యక్షత వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు రంగాల అభ్యున్నతపై ఆయా శాఖల అధికారులు చర్చించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి పలు రంగాల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, హాజరు కావలసిందిగా ఎంపీడీవో సురేష్ బాబు కోరారు.



## చంద్రబాబుతో పరుగులు తీస్తున్న అభివృద్ధి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందని దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలు మేరకు వెంకటాచలంపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమంలో డోర్ టు డోర్ తిరుగుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు మారేళ్ళ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ పార్టీ అధ్యక్షులు అంకాల వెంకటేశ్వర్లు, మండల ఐటీడీపీ అధ్యక్షులు పత్తిపాటి అంజి, క్లస్టర్ ఇంచార్జి బాల అంకయ్య, కో క్లస్టర్ ఇంచార్జి పూసల ఆంజనేయులు, యూనిట్ ఇంచార్జి గొడుగు సత్యనారా యణ, బూత్ ఇంచార్జి అంకాల పెద్ద రామయ్య, పుప్పాల వెంకట నారాయణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలి అడుగు'లో పందిటి హరీష్



పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎలా ఉండాలో చూడాలంటే ప్రతి ఇంటి తలుపు తట్టి అడగండి. మళ్లీ చంద్రబాబు రావాలని ప్రజల ఆశలు చెప్పకనే చెబుతున్నాయి అని టీడీపీ యువ నాయకుడు వాణిజ్య విభాగం కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు పందిటి హరీష్ స్పష్టం చేశారు. పట్టణంలోని బూత్ నం.272 పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం జన స్పందనతో జవళిగా మారింది. హరీష్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి సీఎం నారా చంద్రబాబు నాయుడు పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలతో ముఖాముఖీ చర్చించారు. కరపత్రాలు పంపిణీ కాదు. మా ప్రభుత్వ సేవలు మళ్లీ మీ గుమ్మానికి రావాలన్న దీక్ష గౌరవం వచ్చేది చంద్రబాబుతోనే అని హరీష్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంఛార్జి షేక్ చినహజరత్, నాయకులు సోమిశెట్టి శ్రీను, బంకా యేసు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింల అభివృద్ధికి చంద్రబాబు ఓ వరం

### - టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా

పామూరు, మేజర్‌న్యూస్: ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు చంద్రబాబు మాకు గౌరవం, భద్రత, అభివృద్ధి అన్నీ ఆయన పాలనలోనే లభించాయి. ఆయన లాంటి ముఖ్యమంత్రి మళ్లీ రావడం దేవుడి వరమే అని టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పామూరు పట్టణంలోని 270, 269, 277 నంబర్ల బూత్‌ల పరిధిలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గత ఏడాదిలో చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఎలా పురోగమించిందో వివరించారు. ఇంటింటి ప్రచారంలో సిద్దవటం తిరుపతయ్య, మోబినా మవ్వలాలి, బత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూపోరాటానికి వైసిపి సంపూర్ణ మద్దతు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పం చాయతీలో జరుగుతున్న భూ పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కరేడు పంచాయతీలోని రామకృష్ణాపురం, ఉప్పర పాలెం గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. భూములు, ఇల్లు కోల్పోతున్న కాలనీల వాసులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకించటం లేదని అనేక వేల ఎకరాల బీడు భూములు, వ్యవసాయానికి పనికిరాని భూములు వదులుకొని మూడు పంటలు పండే వ్యవసాయ భూములు, ఖనిజ సంపదలు ఉన్న భూములు దోచుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరి కాదని వారికి ప్రభుత్వం పూర్తి అండదండలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు భూసేక రణ ఉద్యమ నేత మిరియం శ్రీనివాసులు, వైయస్సార్‌టిఎఫ్ రాష్ట్ర గౌరవ సలహాదారులు కేశ వరపు జాలిరెడ్డి, రిపబ్లిక్ పార్టీ అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ కన్వీనర్ వెలిచర్ల ధనకోటి, వైఎస్ఆర్సిపి రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు మర్లపాటి ఆదాం, కమ్యూనిస్టు వాదులు,ప్రజా సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి రూ.1.05 లక్షలు అందజేత

నగరం, మేజర్‌న్యూస్: ఆర్మీలో పనిచేసే వారికి ఆపదవస్తే ఆదుకునేందుకు స్వచ్ఛంద డెల్టా సోల్జర్స్ గ్రూపు సభ్యులు ముందుండటం సంతోషించదగ్గ విషయమని ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి గుణశీల అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిరకాలవారిపాలెం గ్రామానికి చెందిన సిఫాయి ఉప్పాల రవి జమ్మూ కాశ్మీర్ 54 రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్లో సేవలు అందిస్తూ ఇటీవల అకాల మరణం చెందిన విషయం పాఠకులకు విదితమే. అతని కుటుంబానికి మాజీ సైనికుల స్వచ్ఛంద డెల్టా సోల్జర్స్ గ్రూప్ లక్షా ఐదు వేల రూపాయిలు వాట్సాప్ గ్రూపు ద్వారా నగదు వసూలుచేసి తమ వంతుగా ఆ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి, రిటైర్డ్ హానీ కెప్టెన్ వై. సుబ్బారావు, నాయక్ సుబేదార్ వేణుగోపాల్, హవల్దార్లు షేక్ ఆయుఫ్, నజీర్‌భాష, నరేంద్ర, మాజీ సైనికు లు, డెల్టా సోల్జర్స్ గ్రూప్ సభ్యులు చింతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి కమ్మ విద్యాసాగర్ యూఎస్ఏ ఆధ్వర్యంలో 59 మందికి సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో సైకిలను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నల్లమోతు శ్రీధర్, కొమ్మినేని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ బోయిన వెంకటేశ్వరమ్మ, గ్రామం మాజీ సర్పంచ్ బోయిన వెంకయ్య, గ్రామ పెద్దలు యార్లగడ్డ అంకమ్మ చౌదరి, పువ్వాడ బసంత్ కుమార్, సుబ్బరామయ్య, బొంగులూరు శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి కృష్ణారావు, పాఠశాల పిడి బి.వీరచంద్ర, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒంగోలు రైజ్ అధ్యాపకుడికి పిహెచ్‌డి ప్రదానం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఒంగోలు రైజ్ కృష్ణ సాయి గాంధీ ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకుడు ఎన్‌వి రఘుబాబుకు కామర్స్‌లో పీహెచ్డీ పట్టాను శుక్రవారం బాపట్ల ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత కామర్స్ రీడర్ డాక్టర్ పిసి సాయిబాబు నేతృత్వంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు చేతుల మీదగా పట్టా అందించారు. ఈ సందర్భంగా కళాశాల సొసైటీ అధ్యక్షులు కార్యదర్శిలు మాట్లాడుతూ ఒక అనుబంధ డిగ్రీ కళాశాలగా ఉంటూ బాపట్ల ఆర్ట్స్, సైన్స్ కళాశాల పదిమంది పరిశోధకులకు డాక్టరేట్ డిగ్రీ అందించడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు కార్యదర్శిలు పీహెచ్డీలో మార్గదర్శకులుగా వ్యవహరించిన రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ పిసి సాయిబాబు, కళాశాల ప్రిన్సిపల్ బి.వీర రాఘవయ్యలు రఘుబాబును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విశేషాలంకరణలో శ్రీకామాక్షి అమ్మవారు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని అతిపురాతన చరిత్రకలిగిన మహిమాన్విత పుణ్యక్షేత్రం శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారిని విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలను దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామి వారికి అమ్మవారికి పంచామృత అభిషేక పూజలు చేసి అనంతరం పట్టువస్త్రాలు పులమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకామాక్షి అమ్మవారికి శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని స్వామివార్లను దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. శ్రావణ మాసంలో వచ్చే నాలుగు శుక్రవారాలు (ఆగస్టు 1,8, 15, 22) అమ్మవారికి ఉద యం మండపారాధన అమ్మవారికి అభిషేకం, హెూమం, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, సాయంత్రం కుంకుమ పూజ లు, అమ్మవారికి అలంకరణ ప్రసాదం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని దేవస్థానం అధ్యక్షులు ఊటుకూరు రామకోటేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అరవపల్లి హనుమంతరావు, కోశాధికారి నేరెళ్ల శ్రీనివా సరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోకూరి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు తెలిపారు. కావున శ్రావణమాసంలో వచ్చే శుక్రవారం రోజులలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలలో భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

సూర్య www.suryaa.com



# ఒంగోలు నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును సైనిక్ స్కూలు సొసైటీలోకి అనుసంధానం చేయాలి

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరిన ఎంపి మాగుంట





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఆయన కార్యాలయంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు పట్టణంలోని కొప్పోలు రోడ్డులోని నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును ఢిల్లీలోని సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయవల్సిందిగా లేఖ ద్వారా కోరారు. తమ నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయడానికి కావాల్సిన అన్ని సదుపాయాలు ప్రకాశం జిల్లా మొత్తంలో తమ స్కూలుకే ఉన్నాయని, తమ విద్యార్థుల ఉపయోగార్థం రక్షణ శాఖ ఆధ్వర్యంలోని సైనిక్ స్కూలు సొసైటీలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం కింద తమ స్కూలును 2026-27 సంవత్సరానికి సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయవల్సిందిగా సదరు స్కూల్ చైర్మన్ డాక్టర్ కె.మురళీధర్ రెడ్డి కోరారు. దీంతో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి సదరు స్కూలుకు అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపి, సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేస్తే, ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు నావి, ఆర్మీలో ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉంటుందని కోరారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి సదరు స్కూలును సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డికి తెలియజేశారు.

### కేంద్రమంత్రిని కలిసిన తెదేపా ఎంపిలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం ఢిల్లీలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎంపిలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణ దేవరాయలు, తెన్నేటి కృష్ణప్రసాద్‌లు కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఆయన కార్యాలయంలో కలిశారు. యుఎవిఎస్ఎల్ పునరుద్ధరణ, బిఈఎల్ సముదాయ స్థాపన, రక్షణ అంతరిక్ష తయారీ కేంద్ర ఏర్పాటు, రక్షణ పెట్టుబడులు, వ్యూహాత్మక ప్రాజెక్టులకు మద్దతు, రాష్ట్ర వ్యాప్తంగా రక్షణ పరిశ్రమ పర్యావరణ వ్యవస్థలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయుటకు సీఎం నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రతిపాదనలను ఆయనకు అందజేశారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి వాటి ఏర్పాటుకు కృషి చేస్తానని తెలియజేశారు.

# ప్రజలకిచ్చిన హామీలు 95 శాతం పైగా అమలు

## రూ.10 లక్ష విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## ఉలవపాడులోని భీమవరంలో పర్యటించిన మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే ఇంటూరి






ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 95 శాతానికి పైగా అమలు చేశామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఉలవపాడు మండలం భీమవరంలో శుక్రవారం మంత్రి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన మంత్రికి ఎమ్మెల్యేకి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఎమ్మెల్యే నాగేశ్వరరావుతో కలిసి మంత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సుమారు 10 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో తమ ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకుందని, ఏ ఇంటికి వెళ్లినా ప్రజలందరూ తమ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలను కూడా సరిచేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో గత సంవత్సర కాలంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేశామన్నారు. ప్రతి ఇంట్లో కూడా తమ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం అవుతుందని చెప్పారు. అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన 1623 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం అన్నదాతలకు చెల్లించిందన్నారు. మామిడి, పొగాకు రైతులకు అండగా నిలిచామన్నారు. ఇది రైతులు పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే లక్ష్యం

## 'పి-4'లో బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా నిలవాలి

## దాతల సహకారంతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

## వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పి-4 కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా తన అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో వర్చువల్‌గా సమావేశమై పీ4 కార్యక్రమం పురోగతిపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా I Am A Maragadarsi క్యాప్షన్‌తో పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేద కుటుంబాల సాధికారతే ప్రభుత్వం లక్ష్యమన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలు దత్తత తీసుకున్నట్లు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని, కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు



శాసన సభ్యులు బివిఎన్ విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ, డిఆర్ఓ చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, వరకుమార్, సిపిఓ స్వరూప రాణి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, డిఆర్డీఏ, డ్వామా పిడిలు నారాయణ, జోసెఫ్ కుమార్, డిడి మైన్స్ రాజశేఖర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




**సూర్య ప్రతినిధి, బాపట్ల:** పీ4 కార్యక్రమంలో నేనున్నానంటూ కుప్పం నియోజకవర్గంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయం నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 కార్యక్రమం అమలు గురించి ఆయన జిల్లా కలెక్టర్లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు హాజరయ్యారు. బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక పెరిగిందన్నారు. 2029 నాటికి జీరో పావర్టీ ధ్యేయంగా ఆలోచిస్తున్నామన్నారు. 2029 నాటికి ఆర్థిక అసమానతలు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అధికార యంత్రం, ప్రజాప్రతినిధులు, ఎన్నారైలు, పెద్దపెద్ద ఎంఎస్ఎంఈలను మార్గదర్శకులు గా చేర్చాలని అన్నారు. మార్గదర్శకులు కేవలం డబ్బు ఇవ్వటమే ప్రధానం కాదని, ప్రభుత్వం ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. కుటుంబాలకు సూచనలు, సలహాలు ఇస్తూ వారిని ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను తీసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయిలో బాడీలను ఏర్పాటు చేయడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంపై అందరూ మనసు పెట్టి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, సిపిఓ షాలేం రాజు, బాపట్ల ఆర్డిఓ గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# 'సుపరిపాలనలో తొలి అడుగు'లో దామచర్ల సత్య



కొండెపి, మేజర్‌న్యూస్: మండలంలోని చిమట, శివరాయునిపేట గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగులో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిని కరపత్రాలు అందజేసి వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేయబోతోందని చెప్పారు. కార్యక్రమంలో మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అచ్యుతానందం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం



కొండేపి, మేజర్‌న్యూస్: కష్టజీవుల కుటుంబంలో పుట్టి జీవితాంతం అసమాన పోరాటాలు కడవరకు కమ్యూనిస్టుగా సాగిన అచ్యుతానందం జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం సిపిఎం మండల కార్యదర్శి మల్లెల కొండయ్య అధ్యక్షతన పెరిదేపి గ్రామంలో అచ్యుతానందన్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పేదరికంలో పుట్టి చిన్నతనంలో తనకు ఎదురైన పేదరికం పైనే పోరాటం సాగించాలని తెలిపారు. యువకుడిగా ఉన్న సమయంలో ఒకవైపు స్వాతంత్ర పోరాటంలోనూ మరొకవైపు జమీందారీ వ్యతిరేక పోరాటాలను వీరోచితంగా నిలబడ్డారని తెలిపారు. పున్నప్రవాయలర్ ప్రాంతంలో పేదలకు భూములు దక్కాలని ఆయన నాయకత్వంలో జరిగిన పోరాటంలో సంవత్సరాల తరబడి అరెస్టులు, నిర్బంధాలు, జైళ్లకు ఆయన గురయ్యారని తెలిపారు. ఆ పోరాటంలో భూస్వామ్య గుండాలు, పోలీసులు జరిపిన దాడిలో కొన ఊపిరితో ఉన్న ఆయనను వాళ్ళు వదిలేసి వెళ్ళగా పేదలు ఆసుపత్రికి చేర్పించి ప్రాణాలు నిలిపారని తెలిపారు. 17 సంవత్సరాల వయసులో ప్రజా ఉద్యమాలలో దిగిన ఆయన 85 సంవత్సరాలు ప్రజా పోరాటాలకు తన జీవితం అంకితం అయిందని అన్నారు. పది సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా, ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 35 సంవత్సరాలు శాసనసభ్యునిగా ప్రజలకు విశేషమైన సేవ చేశారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు సైతం ఆయన సేవలను కొనియాడారని, ఆయన త్యాగం కేరళ చరిత్రలో చిరకాలం నిలిచిపోతుందని అన్నారు. ఆయన చేసిన అసమాన పోరాటాలను స్మరించుకొని కష్టజీవుల కోసం అటువంటి ఉద్యమాలు నిర్మించటమే మన ముందున్న కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, అంగలకుర్తి బ్రహ్మయ్య, మల్లెల చిన్న పేతురు, తదితరులు పాల్గొన్నారు.



## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ళ గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు, ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని ఎ.శైలజ రాణి మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మొక్కజొన్న మరియు మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కోత వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. తరువాత తిరుమల రావు గారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ పథకాలు గురించి వివరంగా తెలియజేశారు. అనంతరం శిక్షణా కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బాల వెంకటయ్య, రాధా రాణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం పంచాయతీలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ, పంటలను విజిట్ చేయడం జరిగింది కనిగిరి హాస్పిటల్‌లో రైతు సేవ కేంద్ర సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై 3 రోజుల శిక్షణ కార్యక్రమం స్పెల్ 2లో భాగంగా మొదటిరోజు ఆర్‌ఎస్‌కె సిబ్బంది ప్రతిభను తెలుసుకోవటం కోసం పరీక్ష నిర్వహించడం జరిగింది. ఏడి జైలుద్దీన్ మాట్లాడుతూ పిఎండిఎస్ అనేది ప్రతి రైతుతో వేయించాలన్నారు. రైతు సాధికారం సంస్థ ఈవిని టి.విజయకుమార్ జూమ్ కాల్‌లో సిబ్బందితో ఇంట్రాక్టు అయి సందేశాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## చోడవరం సొసైటీ అధ్యక్షులుగా లక్ష్మిప్రసన్న



కొండేపి, మేజర్‌న్యూస్: చోడవరం సొసైటీ అధ్యక్షులుగా గొగినేనివారిపాలెం గ్రామానికి చెందిన బొద్దులూరి లక్ష్మిప్రసన్న శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాని మాజి ఏయంసి చైర్మన్ జి.రామయ్య చౌదరి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సొసైటిలో ఏ పథకం వచ్చిన వెంటనే రైతులకు తెలియచేసి లబ్ధిదారులకు చేరే విదంగా చూస్తానని తెలిపారు.రైతులకు పంటకు కావాల్సిన ఋణాలను అందుబాటులోకి తీసుకొని వచ్చి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం సొసైటి కమిటి మెంబర్లగా కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన కమ్మ వెంకటేశ్వర్లు, చోడవరం గ్రామానికి చెందిన ఆర్.నారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల నారాయణ స్వామి, నరసారెడ్డి, వసంతరావు, దామామురళి, గుండపనేని రామూర్తినాయుడు, దామా శ్రీహరి, పోతినేని సుబ్బారావు, చింతల వెంకటరావు, బొద్దులూరి మోహనరావు, పోకూరి సూదాకర్ మండలంలోని తేదేపా నాయకులు పాల్గొన్నారు.





## బాపట్ల ముద్దుబిడ్డకు దక్కిన అరుదైన గౌరవం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: తేనే తెలుగు చారిటబుల్ ట్రస్ట్, తేనే తెలుగు ఛానల్ ఆధ్వర్యంలో హిందూపురం, లేపాక్షి ప్రాంతంలో నిర్వహించిన పౌరాణిక పద్య నాటక ఏకపాత్ర పోటీల్లో బాపట్లకు చెందిన రంగస్థల నటుడు సంగాని ఏడుకొండలు ప్రతిభ చాటారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి అనేక మంది కళాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఏడుకొండలుఅభినయమునకు నిర్వాహకులు రంగస్థల అంజన అవార్డుతో సత్కారించి ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఏడుకొండలను బాపట్ల రంగస్థలం నటులువిఘ్నేశ్వరరావు, నవ్య, నాటక కళాసమితి అధ్యక్షులు సోమరాజు శ్రీను, బాపట్ల రంగస్థలి అధ్యక్షులు ఇమ్మడి శెట్టి మురళి కృష్ణ తదితరులు అభినదనలు తెలియజేశారు.

## శ్రీ కంచి కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రావణ మాస తొలి రోజు తూనుగుంట్ల ఈశ్వర్-హేల్వార్ హారిక దంపతులు శుక్రవారం కమిటీ ప్రధాన నిర్వాహకురాలు అరుణకుమారి ఆధ్వర్యంలో అమ్మవారి పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ శ్రీ చక్రమే అమ్మని శ్రీ చక్ర నిలయ అంటారు. కంచి కామాక్షమ్మ తామస గుణముతో కాళికా రూపంగా ఆ రాజ్యంలో బలి కోరేదన్నారు. అది పాండ్య దేశపు రాజ్యం పరిపాలించే రాజుకి చాలా బాధ కలిగింది. అమ్మ ఏరోజుకారోజు ఎంతమందినో బలి కోరుతుంది. ఏం చేయాలో తెలియలేదు, సమయంలో ఆదిశంకరులు దేశ పర్యటన చేస్తూ ఆ రాజ్యానికి వచ్చారు.రాజును కలిశారు.ఈ రాత్రి ఇక్కడే ఉంటానన్నారు శంకరులు,అలా అయితే మా అంతపురంలో మీకు నివాసం ఏర్పాటు చేస్తామన్నారు రాజు. సన్యాసి ఇక్కడ నిద్రించకూడదు నేను అమ్మవారి ఆలయంలో నిద్రిస్తాను అన్నారు.రాజు భయపడ్డాడు,కానీ ఆలయంలో ధ్యానములో నిమగ్నమై ఉన్నాడుఆదిశంకరులు. అమ్మ అర్ధరాత్రి తన గర్భాలయం నుంచి బయటకు వచ్చి ఆదిశంకరుని చూసింది.శంకరుడు ఆదిశంకరాచార్యులలో ప్రవేశించి. అపురూపమైన తేజస్సు కలిగిందన్నారు. అమ్మకి ఆదిశంకరుల కు సంభాషణ జరిగిందన్నారు. ఇరువురు పాచికలు ఆట ఆడుతారు. అమ్మని పొగిడి కీర్తించి శ్రీ చక్రంలో నిలయమయ్యేలాగా చేసి అమ్మని బయటికి రాకుండా భక్తుల్ని సంహరించకుండా చేసిన మహనీయుడు ఆదిశంకరాచార్యు లన్నారు.ఈ కార్యక్రమంలో మాటూరు గృహలక్ష్మి,హేమలత,బూర్లె ధనలక్ష్మి, స్వరూప రాణి,హేమ పద్మ, పాలకుర్తి నిర్మల, మద్దుల నళిని, తూనుగుంట్ల కన్యాకుమారి, శ్రీవాణి, బొమ్మిశెట్టి వాణి మరియు కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



## ఎస్సీ, బీసీ హాస్టళ్లలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్ తనిఖీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని యస్‌సి గర్ల్స్ హాస్టల్, బిసి గర్ల్స్ హాస్టల్, ఎస్సీ కాలేజీ బాయ్స్ హాస్టళ్లను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో తనిఖీ చేసినప్పుడు గుర్తించిన హాస్టల్‌లోని లోపాలను హాస్టల్ అధికారులు సరిచేసుకొని హాస్టళ్లను ఆధునికరించినందుకు జడ్జిగారు సంతోషించారు. బి.సి గర్ల్స్ హాస్టల్ లో ఇంకుడు గుంతలు లేనందువల్ల వాన నీరు నిలిచిపోవడాన్ని గుర్తించిన జడ్జి సరిచేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్.సి.గర్ల్స్ హాస్టల్ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎన్.అమ్మాజీ, బిసి గర్ల్స్ హాస్టల్ వార్డెన్ పార్వతి బాయ్, విద్యార్థులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామదేవతల పూజల్లో ఎంపిపి మూడమంచు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ తిమ్మరాజుపల్లె గ్రామంలో ఇటీవల విగ్రహ ప్రతిష్ఠ జరిగిన అంకాలమ్మ పోలేరమ్మ చౌడేశ్వరమ్మ గ్రామదేవతలను శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెదరాజుపాలెం పంచాయతీ సర్పంచ్ పందిళ్ళనాగమణి ఆధ్వర్యంలో ఎంపిపి, నాయకులకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామదేవతలను దర్శించుకున్న ఎంపిపి,నాయకులు పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం అభివృద్ధి పనులకు తనవంతు ఆర్థిక సహకారం అందిస్తానని ఎంపిపి దేవస్థానం నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, సర్పంచులు పందిళ్ళ నాగమణి, షేక్ ఖాదరబీబుజ్జి, బొట్లా చిరంజీవి, సుబ్బయ్య, నాయకులు మేకల చినతిరపతయ్య యాదవ్(బాలు), పులిమి ఆదినారాయణ, యం.అటేలయ్య, పి.సుబ్బరామయ్య, బత్తుల దేవరాజు, యన్. గుంటయ్య, యం.మొరార్జీ, ఇద్దలిరాంజనేయులు, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# 'సుపరిపాలన తొలి అడుగు'పై విస్తృత ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధిష్ఠానం పిలుపు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంపై మండలంలోని డిజిపేట పంచాయతీలో విస్తృతప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి సీనియర్ నాయకులు పావలి తిరపతయ్య (పెద్దాయన), నాయకులు పంచాయతీ పరిధిలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అమలుచేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కరపత్రాలు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల హామీలను సంవత్సరం పరిపాలనలో అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అదేవిధంగా విశ్వసనీయత పారదర్శక పాలనపై రాష్ట్రప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. పావలి తిరపత య్య (పెద్దాయన), తులాబందుల బ్రదర్, పావలి శ్రీహ రి, వి.ప్రసాద్, జి.తిరపతయ్య, కొండయ్య, సుబ్బా రావు, బాలకొండయ్య, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## బగళాముఖి అమ్మ దీక్షలు ప్రారంభం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి దేవస్థానంలో అర్ధ మండల దీక్షగా శ్రీ బగలాముఖి అమ్మవారి దీక్ష కార్యక్రమాలు శుక్రవారం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా 11 మంది దీక్షలు స్వీకరించి మాలాధారణ చేశారని ప్రతినిత్యం శ్రావణ మాసంలో అమ్మవారి దీక్షా మాలలు, వస్త్రములు, దేవస్థానం తరపున ఉచితముగా ఇవ్వబడును అని ఆసక్తి గల భక్తులు దేవస్థానం నందు తమ వివరములు ఇచ్చి దీక్షా స్వీకరణ చేయవచ్చునని కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి



కనిగిరి, మేజర్‌న్యూస్: పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని ప్రత్యేక అధికారిణి, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎంవిఎస్ పార్వతి అన్నారు. మండలంలోని బల్లిపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం బంగారు కుటుంబం అర్హులను గుర్తించేందుకు గ్రామసభ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సంపన్న వర్గాల ద్వారా తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో పి4 పథకాన్ని ప్రభుత్వం తీసుక వచ్చిందన్నారు .ఇందుకోసం క్షేత్ర స్థాయిలో అర్హులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. పి4 కార్యక్రమం విజయవంతానికి దాతృత్వం చాటేందుకు ఆసక్తి కలవారు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.మల్లిఖార్జున, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు రూ.25వేలు ఆర్థిక సాయం

కనిగిరి, మేజర్‌న్యూస్: గుండె సంభందిత వ్యాధితో వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలుడు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. వెలిగండ్ల మండలం కంకణంపాడు గ్రామానికి చెందిన బచ్చలి రామకృష్ణ, ప్రసూనల కుమారుడు హిమణేష్ కృష్ణ కుమార్ 10వ తరగతి చదువుతున్నాడు. ప్రస్తుతం గుండె సంభందిత వ్యాధితో బెంగుళూరు లోని నారాయణ హృదయాలయ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేదని సహాయం చేయాలని స్థానికులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి వైద్య ఖర్చుల కోసం శుక్రవారం బాలుడి తల్లితండ్రుల బ్యాంకు ఖాతాకు 25 వేలు నగదు పంపించారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి పురపాలకసంఘం కార్యాలయంలో హెల్త్ సెక్రెటరీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాల హెల్త్ సిబ్బందికి సీజనల్ వ్యాధులపై సమావేశాలు నిర్వహించాలని తెలిపారన్నారు. సచివాలయాల పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తీసుకోకుండా వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. డెంగీ వ్యాధికి కారకాలైన దోమలు వ్యాపించకుండా పాత వాటర్ బాటిల్స్, టైర్లు, తొట్లు, పాత్రలో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలన్నారు. పట్టణంలోని సచివాలయాల పరిధిలో శుక్రవారం ఫ్రై డే-డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ చెన్న కేశవ, హెల్త్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల:



వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలపై ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అమలు తీరుపై అవగాహన కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూడడం సామాజిక బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. వృద్ధాప్యంలో ఉన్న వారిని చూడకుండా పిల్లలు వదిలేస్తే తక్షణమే ఆర్డిఓలకు ఫిర్యాదు చేయాలన్నారు. వృద్ధుల హక్కుల పరిరక్షణకు అధికారులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల చట్టాన్ని పకడ్బందీగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వృద్ధులను చూడకుండా వదిలేస్తే నేరంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. చూడకుండా దూరంగా ఉంచితే పోషణ ఖర్చు కింద వారికి నెలకు రూ.10,000లు చొప్పున ఇవ్వాలన్నారు. డబ్బులు ఇవ్వకుండా నిలిపివేస్తే మూడు నెలలు జైలు శిక్ష ఉంటుందన్నారు. పిల్లలకి సంక్రమించే ఆస్తులన్నీ తిరిగి తల్లిదండ్రు లకే ఇచ్చే అధికారాలు ఆర్డీవోలు, కలెక్టర్ కు ఉంటుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధ మిత్ర కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయాల స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఇన్చార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సువార్త, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఏ నాగధీర భద్రాచారి, తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతవుతున్న యువకులను కాపాడిన పోలీసులు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల మండలం వాడరేవు సముద్రంలో కొట్టుకుపోతున్న ముగ్గురు యువకులను పోలీసులు కాపాడారు. అలల తీవ్రతకు యువకులు మునిగిపోతుండగా డ్రోన్ కెమెరాతో గుర్తించి అప్రమత్తమయ్యారు. వెంటనే గజ ఈతగాళ్ల సహాయంతో యువకులను వడ్డుకు చేర్చి ప్రాణాలు కాపాడారు. మార్టూరు మండలం కొలలపూడి గ్రామానికి ముగ్గురు యువకులు అంకమ్మ తల్లి కొలుపుల సందర్భంగా గ్రామస్తులతో చీరాల వాడరేవుకు వచ్చారు. ఒడ్డుకు చేర్చిన యువకులకు, గ్రామస్తులకు పోలీసులు ఎస్సై చంద్రశేఖర్ కౌన్సిలింగ్ ఇచ్చారు. తమ ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండా శరవేగంగా స్పందించి సముద్రంలోకి దూకి ఆపదలో ఉన్న ముగ్గురు యువకుల ప్రాణాలను రక్షించిన పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్లను, సముద్ర తీరంలో డ్రోన్ లతో పటిష్ట నిఘా ఉంచిన రూరల్ ఎస్.ఐ చంద్ర శేఖర్ ని జిల్లా ఎస్పీ అభినందించినారు. ఎస్పీ మాట్లాడుతూ చీరాల వాడరేవు, రామాపురం సముద్రతీరాలకు వచ్చే యాత్రికులకు రక్షణ కొరకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామన్నారు. మద్యం సేవించి సముద్రంలోకి దిగినా, పోలీస్ హెచ్చరికలను ఆచరించకపోయిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



## 9వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు'

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 9వ వార్డులో సుపరిపాలన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మికి మహిళలు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో మహిళలు డాక్టర్ లక్ష్మిని తమ ఇంట్లోకి తీసుకెళ్లి బొట్టుపెట్టి తాంబూలం అందజేశారు నీవు మాలో ఉంటూ మాతో ఒకరిగా ఉంటూ సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నావమ్మా అని డాక్టర్ లక్ష్మిని మహిళలు కొనియాడారు. వార్డులోని వృద్ధురాలు మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న అమ్మ అని తెలపగా బలానికి సంబంధించిన టాబ్లెట్లు మోకాళ్ళ నొప్పులకు మందులు పంపిస్తానని అవి వాడుకున్న తర్వాత ఏ విధంగా ఉందో తెలియజేయాలని డాక్టర్ లక్ష్మి కోరారు. మహిళలకు శ్రావణ శుక్రవారం శుభాకాంక్షలు డాక్టర్ లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంత టిడిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## చంద్రబాబు పాలనలో సంక్షేమం, అభివృద్ధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమం అభివృద్ధితో సుపరిపాలన అందిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో 81, 84 పోలింగ్ బూత్‌ల పరిధిలో టిడిపి అధిష్ఠానం పిలుపుమేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఇంటింటికి తిరిగి రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి ఎన్నికల హామీలు అమలును తెలుపుతూ కరపత్రాలు ప్రజలకు అందించి వివరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తూ సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నట్లు అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, పోకల మాల్యాద్రి, బత్తుల వెంకటాద్రి, బండారు వెంకటరామయ్య, షేక్ ఖాజావలి బ్రదర్స్, మోహనరావు, బత్తుల శ్రీనివాసులు, బి.పెదవెంకటే శ్వర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉభయ దేవాలయాల్లో శ్రావణమాస పూజలు







త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మహా పుణ్యక్షేత్రమైన త్రిపురాంతక క్షేత్రంలో శ్రావణ మాసం ప్రారంభం కావడంతో ఉభయ దేవాలయాలలోని స్వామి అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతక పుణ్యక్షేత్రంలోని శ్రావణమాసం ప్రారంభం కావడంతో శ్రీ పార్వతీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఉభయ దేవాలయాలలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసేందుకు సుదూర ప్రాంతాల నుండి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయ ప్రదక్షిణలను చేస్తూ స్వామి, అమ్మవార్లకు కర్పూర నీరాజనాలను సమర్పించి విశేష పూజలను చేశారు. ముందుగా శ్రావణ మాసం శుక్రవారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శాస్త్రి ప్రసాద శర్మ ఉభయ దేవాలయాలలోని స్వామి అమ్మవార్లకు సుగంధ పరిమళ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి వేద పండితుల మంత్రం చరణలతో మంగళ వాయిద్యాల నడుమ ధూప దీప నైవేద్యాలను సమర్పించి విశేష పూజలను నిర్వహించారు. ఉభయ దేవాలయాలలోని స్వామి అమ్మవార్లను దర్శించేందుకు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులను ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శాస్త్రి ప్రసాద్ శర్మలు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు. అమ్మవారికి ప్రీతికరమైన శ్రావణమాసం ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శాస్త్రి ప్రసాద్ శర్మలు మాట్లాడుతూ శ్రావణమాసంలో మహిళలకు ఎంతో పవిత్ర మైన మాసమన్నారు. శ్రావణమాసం మహిళా భక్తులకు విశేషమైన రోజు కావడంతో వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ముందస్తు అంచనా వేసి ఉభయ దేవాలయాల లోని సిబ్బందితో ఉదయ దేవాలయాల కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

## 27న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ ఉదయం 8 గంటలకు చిన్నగంజాం మండలం కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణ నందు బాపట్ల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్‌ను నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భోగిరెడ్డి స్వామి రెడ్డి, సెక్రటరీ ఎమ్.వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంపికలు 14,16,18,20 లోపు బాలబాలి కలకు పోటీలు ఉంటాయని అన్నారు. పోటీలలో విజేతలు ఆగష్టు 9,10,11వ తేదీల్లో చీరాల విఆర్ఎస్, వైఆర్ఎన్ కళాశాల నందు జరుగు రాష్ట్ర పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. జిల్లాలోని అథ్లెట్లు ఈ నెల 27న ఉదయం 8 గంటలకు హాజరవ్వాలని కోరారు. మరింత సమాచారానికి ఈ 74168 25797, 9542354041, 9666685664 నెంబర్లును సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## అధిక లోడు వాహనాలపై నిఘా

### నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### రవాణాశాఖ రీజియన్ జాయింట్ కమిషనర్ ఎన్.శివరామ్‌ప్రసాద్



ఒంగోలు,మేజర్‌న్యూస్: రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా రవాణా శాఖ పనిచేస్తుందని రవాణా శాఖ రీజియన్ జాయింట్ కమిషనర్ ఎన్.శివరామ్ ప్రసాద్ అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రవాణా వ్యవస్థ ద్వారా వచ్చే ఆదాయంపై ఒంగోలులోని డిటిసి కార్యాలయం నందు జిల్లాలోని రవాణా శాఖ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రవాణా ఆదాయం 80 శాతం రావడం జరిగిందని అన్నారు. పన్నుల ద్వారా రవాణా శాఖకు వచ్చే ఆదాయంపై సిబ్బంది మరింత దృష్టి సారించాలని సూచించారు. ప్రధానంగా జిల్లాలో అధిక లోడుతో వెళుతున్న వాహనాలపై దృష్టి సారించి కేసులు పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు, డిటిసి, ఆర్టీవో, రవాణా శాఖ అధికారులు తనిఖీలపై నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. ప్రయాణికులు రహదారి భద్రతా నియమాలను తప్పక పాటించాలని అన్నారు. జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. సెల్ ఫోన్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని అన్నారు. లైఫ్ టాక్స్,రోడ్ ట్యాక్స్ వంటి ద్వారా వచ్చే రవాణా ఆదాయంపై దృష్టి పెట్టాలని సూచించారు. రవాణా శాఖ పై ప్రజలకు మరింత నమ్మకం పెరిగేలా సేవలు అందించాలని సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆర్.సుశీల, మార్కాపురం ఆర్టీవో వై.చందన, ఇన్స్పెక్టర్ కిరణ్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై పెట్రోల్ పోసి హత్యకేసులో నిందితులు అరెస్ట్

### మీడియాతో ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు వెల్లడి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : యువకుడిపై పెట్రోల్ పోసి తగలబెట్టి చంపిన కేసులో ఇద్దరు ముద్దాయిలను తాలూకా పోలీసులు అరెస్టు చేసినట్లు ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు తెలియజేశారు. శుక్రవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. పాతపాటి శ్రీహరి (19) ముక్తినూతలపాడు గ్రామం, గండేటి గణేష్ (24) కేసవరాజుకుంటలను అరెస్టు చేసినట్లు తెలిపారు. మృతుడు బోడపాటి ద్రోణాచలం కార్‌డ్రైవర్‌గా పనిచేస్తూ జీవిస్తూ ఉండేవాడు. పాతపాటి శ్రీహరి అనే వ్యక్తి మృతుని మేనకోడలు వెంట పడుతుండగా అది గమనించిన ద్రోణాచలం పలుమార్లు గ్రామంలో హెచ్చరించాడు. అది అవమానంగా భావించి ద్రోణాచలాన్ని ఏదైనా చేయాలి అని నిర్ణయించుకుని, ఆ విషయాన్ని గణేష్ చెప్పగా అందుకు సహకరిస్తానని ఒప్పుకున్నాడు. మృతుడు సుమారు రెండు నెలల నుంచి బెంగళూరులో కార్ డ్రైవర్‌గా పని చేస్తూ హత్య జరగడానికి ఐదు రోజులు ముందు ముక్తినూతలపాడు గ్రామానికి వచ్చి గ్రామంలో ఉండగా ఇద్దరు ముద్దాయిలు మృతుడిని మద్యం తాగడానికి పిలిచి అతనిని ముక్తినూతలపాడు గ్రామ చివర్లో ఉన్న ధరణి వెంచర్‌లోకి తీసుకొని వెళ్లి అక్కడ మృతుడికి ఫూటుగా మద్యం తాగించి మద్యం మత్తులో కింద పడిపోయిన మృతుని పై ముద్దాయిలు ఇద్దరు వారు వేసుకున్న పథకం ప్రకారం దగ్గర్లో ఉన్న పెట్రోల్ బంక్ నుంచి పెట్రోల్ కొనుక్కొని వచ్చి దానిని మృతునిపై పోసి నిప్పటించగా మృతుడు చనిపోయినాడు. అప్పటి నుండి ముద్దాయిలు పరారిలో ఉన్నారు. ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో అత్యంత ప్రతిభ కనపరిచిన ఒంగోలు తాలుకా సిఐ విజయ కృష్ణ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## చీమకుర్తిలో శ్రావణమాస శోభ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి మొదటి శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, సహస్రనామ కుంకుమ పూజ కార్యక్రమంలో భారీగాభక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు.

# మత్స్య సంపద పెంపునకు చర్యలు తీసుకోవాలి :కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో 2025-26 సంవత్సరానికి స్వర్ణఆంధ్ర - 2047లో భాగంగా మత్స్య సంపదను పెంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన మత్స్య శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ, బిసి కార్పోరేషన్ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి లక్ష్యాలను సాధించడానికి ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ కింద గుర్తించబడిన అన్ని ప్రజా నీటి వనరులలో క్యాప్టివ్ సీడ్ నర్సరీలను ఏర్పాటు చేయడానికి మత్స్య శాఖ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మత్స్య కారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు నిర్దేశించిన పథకాల లక్ష్య సాధనకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ బిసి కార్పోరేషన్ అధికారులు తమ వంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జెడి శ్రీనివాసరావు, డిఆర్డిఎ, డ్వామా పిడిలు నారాయణ, జోసెఫ్ కుమార్, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## దొనకొండను పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేయాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి కోరారు. మహాసభలు జయప్రదం కోరుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.సాయికుమార్ ఆధ్వర్యంలో యంగ్ కమ్యూనిస్టు టీమ్ శుక్రవారం దొనకొండ రుద్రసముద్రం ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ విరాళాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ దొనకొండను పారిశ్రామిక కారిడారుగా అభివృద్ధి చేసి పశ్చిమ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్ర విభజన తరుణంలో రాష్ట్ర రాజధానిగా దొనకొండ పేరు ప్రస్తావిస్తూ ఆ తరువాత అమరావతికి మార్చడం జరిగిందని ఈ దొనకొండలో 40 వేల పైచిలుకు ప్రభుత్వ భూమి ఉన్నదని ఇక్కడ పరిశ్రమల స్థాపించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని పాలకులు చెప్పారు కానీ పదేళ్లు దాటిపోయిన ఇప్పటికి ఒక్క పునాది రాయి కూడా వేయకపోవడం శోచనీయమన్నారు. ఇక్కడ ఉన్న విమానాశ్రయం నిరుపయోగంగా ఉందని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తే వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన వారు అవుతారని ఆయన విన్నవించారు. కేవలం వర్షాధార పంటలు మాత్రమే పండే ఈ ప్రాంతానికి పరిశ్రమల ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. ఆగస్టు 23న ఒంగోలులో జరిగే సిపిఐ బహిరంగ సభకు ఈ ప్రాంత ప్రజలందరూ తరలివచ్చి దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దిశగా ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ దొనకొండ మండల కార్యదర్శి సిహెచ్ గురుమూర్తి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కూరేటి బాలయ్య, దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ దర్శి నియోజకవర్గ కార్యదర్శి గొంగటి స్టాలిన్, శివ, జగదీష్, సాధిక్, కార్తీక్, సిద్దు, యంగ్ కమ్యూనిస్టు టీం సభ్యులు పాల్గొన్నారు.

## కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో కుక్కల నియంత్రణ కొరకు అవసరమగు ఆపరేషన్ నిర్వహించి వ్యాక్షినేషన్ చేయుటకు పశు గణాభివృద్ది వారి సహకారంతో త్వరలో ప్రారంభిస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని టకారిపాలెం, దేవాంగనగర్, గార్లపేట రోడ్డు, ఇందిరా కాలని, పాతూరు తదితర ప్రాంతాల్లో కుక్కలను పట్టివేతకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ వీధుల్లో కుక్కల బెడద ఉన్నదని ఫిర్యాదు చేయడంతో విపరీత స్వభావం కలిగిన 600 కుక్కలను గుర్తించామన్నారు. ప్రత్యేక దళం ద్వారా వాటిని పట్టించి కర్నూలు అడవిలో వదిలి వేయనున్నట్లు తెలిపారు. ప్రజలు మిగిలిపోయిన ఆహార వ్యర్థ పదార్థములను,చెత్తను రోడ్లపై పడవేయడం వలన ఆహారం కొరకు కుక్కలు, కోతులు ఆ ప్రదేశమంతా ఇబ్బంది కల్గిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. పట్టణంలో కుక్కల వలన ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఆయా సచివాలయాల శానిటరీ సెక్రెటరీలకు తెలియ చేయాలన్నారు. మన పట్టణం - మన బాధ్యతగా భావించి పరిశుభ్రత విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆర్టీసీ బస్టాండ్లలో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

### ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలి

### డిసిపిసి సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆర్టీసి బస్టాండ్లలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సూచించారు. జేసి ఛాంబర్‌లో పౌర సరఫరాలు అధ్యక్షతన జిల్లా వినియోగదారుల రక్షణ సంఘం డిసిపిసి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిసిపిసి సభ్యులు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ ఆర్టీసి బస్ స్టాండ్, పరిసర ప్రాంతం పారిశుద్ధ్యం బాగలేదని, మరుగు దొడ్లవద్ద మాత్రం డబ్బులు వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల మున్సిపల్ ప్రాంతాల్లో కూడా పారిశుద్ధ్యం సరిగా లేదని పేర్కొన్నారు. కొన్ని చోట్ల గుంతలు ఎక్కువగా ఉండుట వలన ప్రజలు అసౌకర్యనికి గురౌతున్నారు. కొన్ని చోట్ల కరెంట్ వైర్లు క్రిందకు వేలడుతున్నందు వలన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కొన్ని చోట్ల కుక్కలు, కోతులు బెడద ఎక్కువగా ఉన్నదని, ఒంగోలు నగరంలో ప్రజల సౌకార్యర్థం, సిటి బస్సులు ఏర్పాటు చెయ్యాలని సభ్యులు కోరారు. పౌర సరఫరాలు వారు స్పందిస్తూ వెంటనే శానిటేషన్, విషయములో ఒంగోలు, గిద్దలూరు, కనిగిరి మునిసిపల్ కమిషనర్లతో మాట్లాడి వారం రోజుల లోపల పారిశుద్ధ్యం, గుంతలు కూడా సరిచేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఏప్రిల్ నెల నుండి నెలలో ఒక రోజు ఎన్ఫోర్స్‌మెంట్ డేగా ప్రకటించడం జరగుతోందని, జిల్లాలో ప్రతీ నెల ఆ రోజు 9,10 శాఖాధికారులతో తనిఖీలు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్. పద్మశ్రీ, డిఎంహెచ్‌వో టి. వెంకటేశ్వర్లు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ టి. వెంకటేశ్వరరావు, ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటీ కమీషనర్ సుశీల, అసిస్టెంట్ కమిషనర్ లీగల్ మెట్రోలజీ స్వర్ణ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మహ్మద్ షంషేర్ ఖాన్, జిల్లా వినియోగదారుల సంఘం యం. నాగేశ్వరరావు, ఏనుగుల సురేష్, ఓ.సిహె. నరసింహులు, వీరారెడ్డి, ప్రసాద్, మాధవ కృష్ణ రావు, బాలకృష్ణ, ఐ.నాగేంద్రరావు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రోడ్లకు రూ.34కోట్లు మంజూరు

### - కృతజ్ఞతలు తెలిపిన మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండపి నియోజకవర్గంలోని పలు నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పాలేరు వాగుపై ముప్పాళ్ల, పైడిపాడు రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి రూ.28 కోట్లు, టంగుటూరు - పాకల రోడ్డుకు రూ.6 కోట్లు మొత్తం రూ.34 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్టు మంత్రి స్వామి తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి మంత్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న 4 ఏళ్లలో కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని మంత్రి స్వామి పేర్కొన్నారు. అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.